ప్రజాశక్తి

ఆదివారం 25 జూన్ 2023 | 8 పేజీలు


ఎన్‌టిఆర్


కృష్ణా

ఓటర్ల జాబితాల రూపకల్పనకు సహకారం అవసరం

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు


మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : తప్పులు లేని ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు ఇఆర్‌వోలు, ఏఇఆర్‌వోలు, అన్ని పార్టీలు తమ సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. డిల్లీరావు కోరారు. శనివారం స్థానిక కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయంలోని వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుందు స్పెషల్ సమరీ రివిజన్ 2024లో భాగంగా స్వచ్ఛమైన, ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు కార్యచరణపై ఇఆర్‌వోలు, ఏఇఆర్‌వోలు, రాజకీయపార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21 నుండి ఆగస్టు 21వ తేదీ వరకు నిర్వహించే డోర్‌టు డోర్ వెరిఫికేషన్‌పై బూత్ స్థాయి అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందుకు రాజకీయపార్టీల బూత్ లెవల్ ఏజెంట్ల సమన్వయం చేసుకోవాలని అన్నారు.

జాబితాల రూపకల్పనలో జాగ్రత్తలు అవసరం

అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్లలో ఏడు నియోజకవర్గాలు, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం ఉన్నాయన్నారు. జిల్లాలో ప్రస్తుతం 23 లక్షల 46 వేల 711 మంది జనాభా ఉన్నారన్నారు. ఈ ఏడాది 2023 జనవరి 5వ తేదిన ప్రచురించిన తుది ఓటర్ల జాబితాలో 16 లక్షల 31 వేల 883 మంది ఓటర్లు నమోదై ఉందన్నారు. ఈ నెల 22వ తేది నాటికి జిల్లాలో 15 లక్షల 98 వేల 512 మంది ఓటర్లుగా నమోదై ఉన్నారన్నారు. ప్రస్తుతం జిల్లాలో జనాభాతో ఓటర్ల నిష్పత్తి 680గా నమోదై ఉందన్నారు. జిల్లాలో 1,779 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని ఏడుగురు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, 36 మంది అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు ఉన్నారన్నారు. యువ ఓటర్ల నమోదుపై దృష్టి పెడుతున్నామని, 18 నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన 50 వేల మంది యువ ఓటర్లు ఉంటారని అంచనా వేస్తున్నామని, 16 వేల మందికి పైగా నమోదు చేశామని తెలిపారు. ఈసమవేశంలో వివిధ పార్టీల ప్రతినిధులు, విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్‌వో కె.మోహన్‌కుమార్ పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు

సబ్ డిస్ట్రిక్ట్‌ల ఏర్పాటుకు నోటిఫికేషన్

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

భూముల రీసర్వే అనంతరం పాలన, పౌర సేవలు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగంగా చేపట్టేలా రాష్ట్రంలోని 14 జిల్లాల్లో కొత్తగా సబ్ డిస్ట్రిక్ట్‌లను ఏర్పాటు చేస్తూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. కొత్తగా ఏర్పాటు చేసిన సబ్ డిస్ట్రిక్ట్‌లలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు (గ్రామ సచివాల యాలు, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాల యాలు) ఏర్పాటు కానున్నాయి. కృష్ణాజిల్లాలో 100 గ్రామాల భూ లావాదేవీలకు సంబంధించిన 57 గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వం ఇప్పటికే అవకాశం కల్పించింది. జిల్లాలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించి 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. ఈ కొత్త రిజిస్ట్రార్ (గ్రామ సచివాలయాలు), సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని స్పష్టం చేసింది. రిజిస్ట్రేషన్ల చట్టం 1908లోని సెక్షన్ 5 ప్రకారం ఈ కొత్త సబ్ డిస్ట్రిక్ట్‌లను ఏర్పాటు చేసింది. జిల్లాలోని 57 గ్రామ సచివాలయాలకు సంబంధించిన వ్యవహారాలు ఇక నుంచి కొత్త సబ్ డిస్ట్రిక్ట్‌ల పరిధిలోకి వస్తాయి. రిజిస్ట్రేషన్ సేవల కోసం గ్రామ సచివాలయాలపరిధిని పేర్కొంది.


సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

ప్రజలను చైతన్య పరుస్తాం... విద్యుత్ భారాలను ప్రతిఘటిస్తాం...

వామపక్షాలు, ప్రజా సంఘాల రౌండ్‌టేబుల్‌లో నేతలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ప్రజలపై సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజల వద్ద వసూలు చేస్తున్న విద్యుత్ అదనపు ఛార్జీలను వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, లేకపోతే మరో విద్యుత్ పోరాటం తప్పదని సిపిఎం కష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాల ఛార్జీల పేరుతో ప్రజల వద్ద అదనంగా వసూలు చేస్తున్న బిల్లులను వెంటనే

(మిగతా 6లో)

ఫీజులుం

ప్రైవేటు పాఠశాలల్లో దోపిడీ

పాఠశాలల్లోనే పుస్తకాలు, యూనిఫారం వ్యాపారం



ప్రజాశక్తి - కంచికచర్ల : మొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో నర్సరీ నుండి పదో తరగతి వరకు, ప్రైవేట్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ కోర్సుల కోసం 2023-24 వరకు ఫీజులను నిర్ణయించింది. ప్రభుత్వం ప్రాథమిక విద్య అయిన నర్సరీ నుండి 5వ తరగతి వరకు పంచాయతీల పరిధిలో రూ.10 వేలు, మున్సిపాలిటీల పరిధిలో రూ.11 వేలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో రూ.12 వేలుగా నిర్ణయించింది. అలాగే మాధ్యమిక విద్య అయిన 6 నుండి 10వ తరగతి వరకు పంచాయతీల పరిధిలో రూ.12 వేలు, మున్సిపాలిటీల పరిధిలో రూ.15 వేలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో రూ.18 వేలుగా నిర్ణయించింది. కానీ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు బాహాటంగానే ఈ ఫీజుల నిబంధలను ఉల్లంఘిస్తున్నాయి. పంచాయితీల్లో సాధారణంగా ప్రైవేటు పాఠశాలలు తక్కువగా ఉంటాయి. మండల కేంద్రాలలోనే ప్రైవేటు పాఠశాలలు కేంద్రీకతమై విద్యార్థులను బస్సుల ద్వారా పాఠశాలలకు తీసుకెళు తుంటాయి. మండల కేంద్రాల్లో సరాసరి ప్రతి ప్రైవేటు పాఠశాల నర్సరీ, 5వ తరగతి విద్యార్థుల ప్రైవేటు పాఠశాల నర్సరీ, 5వ తరగతి విద్యార్థుల నుండి రూ.15 వేల నుండి రూ.25 వేల వరకు వసూలు చేస్తున్నాయి. అలాగే మాధ్యమిక విద్య అయిన 6 నుండి పదో తరగతి వరకు రూ.20 వేల నుండి రూ.60 వేల వరకు వరకు వసూలు చేస్తున్నాయి. కంచికచర్ల గొట్టుముక్కల రోడ్డులో గల ఓ పాఠశాలలో మూడో తరగతి విద్యార్థుల నుండి ఫీజు రూపంలో రూ.14 వేలు, పుస్తకాల రూపంలో రూ.6700 వసూలు చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాలు బహిరంగంగానే అమ్మకాలు జరుగుతున్నాయి. ప్రాథమిక తరగతుల విద్యార్థుల నుండి రూ.4 వేల నుండి రూ.7 వేల వరకు, అలాగే మాధ్యమిక విద్యార్థుల నుండి రూ.5 వేల నుండి రూ.10 వేల వరకు పుస్తకాలు అమ్ముతున్నాయి. అంత చిన్న వయసులోనే వేల రూపాయల ఖరీదుతో పుస్తకాలను ఎందుకు కొనిపిస్తున్నారో తెలియక తల్లిదండ్రులు సతమతమవుతున్నారు.

ఇలా బాహాటంగా చట్టాలను ఉల్లంఘిస్తున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలలు 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్య చెప్పాలని చట్టం చెబుతున్నా ఎక్కడా అమలు చేయటం లేదు. కాన్వెంట్ సొసైటీ పేరుతో నాలుగు దశాబ్దాల క్రితం ప్రారంభించిన ఈ పాఠశాలలో ఎలిమెంటరీ హైస్కూల్ విభాగాలు ఉన్నాయి. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా 25 శాతం పేద విద్యార్థులకు విద్యను అభ్యసించాలని సూచించిన క్రమంలో తమది క్రిస్టియన్ మిషనరీ స్కూల్ అని, తమకు ఈ స్కీం వర్తించదని కోర్టు ద్వారా స్టే తెచ్చుకున్నట్లు సమాచారం. ఆ సంవత్సరం పాఠశాలకు ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులకు చుక్కెదురైంది. పట్టణ శివారు జాతీయ రహదారి ప్రక్కనగల పాఠశాలలో కేవలం ఏడో తరగతి వరకే అనుమతులు ఉన్నా పదో తరగతి వరకు తరగతి నిర్వహిస్తున్నారు. అనుమతులకు విరుద్ధంగా పాఠశాల నిర్వహిస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడంలేదు. నందిగామలో వారికి చెందిన పాఠశాలలో అడ్మిషన్లు తీసుకున్నట్లుగా చూపిస్తూ కంచికచర్లలోని పాఠశాలలో విద్యను బోధిస్తున్నారు. అలాగే కంచికచర్లలో పలు ప్రైవేటు విద్యా సంస్థలు అడ్మిషన్ల పేరుతో అడ్మిషన్ ఫీజు రూ.2 వేలు, స్కూలు ఫీజు నర్సరీ నుండి 10 వ తరగతి వరకు రూ.20 వేలు వసూలు చేస్తున్నారు. స్కూలు యూనిఫాం, టై, షూస్ వ్యాపారం కూడా పాఠశాల యాజమాన్యం చేస్తూ, వారు చెప్పిన ధరకే అంటగడుతూ వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు. ఒక్కో ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ఏటా విద్యా సంవత్సరం ప్రారంభంలో పాఠ్య పుస్తకాలు, అడ్మిషన్ ఫీజు, యూనిఫాం, షూ, టై, బెల్ట్ పేరుతో కోటిన్నరకు పైగా వ్యాపారం చేస్తూ, అందులో రూ.50 లక్షలకు పైగా లాభాలు గడిస్తున్నారని అంచనా. పుస్తకాల వ్యాపారంలోనే వచ్చే లాభంతో పాఠశాలలు నడుపుతూ, విద్యార్థుల నుండి ఫీజుల పేరుతో వసూలు చేసే మొత్తం కోట్లల్లో వెనకేసుకుంటున్నారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేటు విద్యా సంస్థల్లో జరుగుతున్న ఫీజుల దందాను అరికట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అత్తను హతమార్చిన అల్లుడు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కబేళా మిల్క్ ప్రాజెక్టు సమీపంలో గల చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్‌పై శనివారం రాత్రి ఓ మహిళ హత్యకు గురైన సంఘటన కలకలం రేపింది. వైఎస్ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న అత్త గోకుల నాగమణి (50)ను ఏకలవ్యనగర్‌లో నివాసం ఉంటున్న అల్లుడు కుంభా రాజేష్ పథకం ప్రకారం చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్‌పై దారుణంగా నరికి చంపాడు. నాగమణి రెండో కుమార్తె లలితకూ, అల్లుడు రాజేష్‌కు గొడవలు ఉన్నట్లు సమాచారం. అల్లుడు కుంభా రాజేష్ చేపలు అమ్ముతూ జీవిస్తుంటాడు. వీరికి కుమార్తె, కుమారుడు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ నేపథ్యంలో వైఎస్ఆర్ కాలనీలో నివాసం వుండే అత్త నాగమణి కుమార్తె, అల్లుడు మధ్య గొడవలు నేపథ్యంలో కుమార్తె లలిత తల్లి ఇంటికి వచ్చి ఉంటున్నట్లు సమాచారం. అయితే కుమార్తెను అల్లుడు ఇంటికి పంపటం లేదని తెలుస్తోంది. దీంతో అల్లుడు రాజేష్ వైఎస్ఆర్ కాలనీలోని తన ఇంటికి వెళ్తున్న అత్త గోకుల నాగమణిని చీకటిగా ఉండే చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్‌పై కాపుకాచి హత్య చేసి పరారయ్యాడు. సమాచారం అందుకున్న కొత్తపేట సిఐ సుబ్రహ్మణ్యం, సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.



'జగనన్న సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలందించే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. జగనన్న సురక్ష సర్వే వాలంటీర్ మొబైల్ యాప్ ద్వారా ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, స్థానిక కార్పొరేటర్ కె.అంబేద్కర్ తో కలిసి 4వ డివిజన్ 16వ సచివాలయం పరిధి వరలక్ష్మి నగర్‌లో సురక్ష నమోదు వివరాలను పరిశీలించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 16 మండలాలు, 4 మున్సిపాల్టీలు, విజయవాడ నగరపాలక సంస్థ తో కలిపి మొత్తం 605 గ్రామ, వార్డు సచివాలయాలలోని 10,256 మంది వాలంటీర్లు వారికీ కేటాయించిన గహాలకు వెళ్లి వాలంటీర్ యాప్ ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన, సంక్షేమ పథకాలు వారికీ అందుతున్న తీరును నిర్దేశించిన ప్రశ్నవళిని పూర్తిచేస్తారన్నారు. ఈపర్యటనలో కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ కెవి. సత్యవతి పాల్గొన్నారు.


వివరాలను పరిశీలిస్తున్న డిల్లీరావు, దినకర్

విరిగిన ఆర్‌టిసి బస్ జాయింట్

- తప్పిన ప్రమాదం



ప్రజాశక్తి-జగ్గయ్యపేట : విజయవాడ నుండి జగ్గయ్యపేటకు ప్రయాణికులతో వస్తున్న ఏపీఎస్ ఆర్టీసీ బస్సు గట్టు భీమవరం (చిళ్ళకల్లు) వద్దకు రాగానే బస్ జాయింట్ విరిగిపోయింది. దీంతో గమనించిన బస్ డ్రైవర్ చాకచక్యంగా బస్సును ప్రక్కకు ఆపారు. ప్రయాణికులు ఒక్కసారిగా బయాందోళనలకి గురి అయ్యారు. అదే స్పీడ్ బ్రేక్ దగ్గిర కానీ, గుంటల రోడ్డులో ఐతే పెను ప్రమాదం జరిగేదని ప్రయాణికులు భావిస్తున్నారు. బస్సులో ప్రయాణికులు సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే కర్తవ్యం : జడ్జి

ప్రజాశక్తి-మైలవరం : బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడమే తక్షణ కర్తవ్యమని మైలవరం జడ్జి శైలజ అన్నారు. శనివారం మైలవరం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని జడ్జి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదరికం, జనాభా రీత్యా భారతదేశం పెద్దగా ఉండటంవల్ల పిల్లలకు, తల్లిదండ్రులకు సరైన ఉపాధి అవకాశాలు లేకపో వటంతో బాల కార్మికులు ఎక్కువగా ఉన్నారని అభిప్రాయపడ్డారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 24 ప్రకారం 14 సంవత్సరాల లోపు పిల్లలు బాల కార్మికులుగా ఉండకూడదని, నిర్బంధంగా ఉచిత విద్యను అభ్యసించాలని ఆమె అన్నారు. దేశంలో 1986 సంవత్సరంలో బాల కార్మిక నిర్మూలన క్రమబద్ధీకరణ చట్టం తీసుకువచ్చారని తర్వాత 2016లో చట్టాన్ని సవరించి బాల కార్మిక కౌమార నిర్మూలన నియంత్రణ చట్టం గా అమలు చేస్తున్నారని తెలిపారు. మైలవరం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బుద్ధవరపు వెంకటరావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పావులూరి పద్మశ్రీ వెలుగు ఆఫీసర్ సామ్యూల్, పి ఎల్ వి సువర్ణ రాజు, జూనియర్ న్యాయవాది దినేష్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : నియోజకవర్గ అభివద్ధిలో భాగంగా జగ్గయ్యపేట మండలంలోని అనుమంచిపల్లి గ్రామం ఎస్సీ కాలనీ నుండి గిన్నె చెరువు మీదగా బలుసుపాడు, త్రిపురవరం జంక్షన్ రోడ్డు వరకు కోటి రూపాయల వ్యయంతో తారు రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తెలిపారు. ఈ సందర్భంగా శనివారం అనుమంచిపల్లి గ్రామం నుండి గిన్నె చెరువు వరకు వేసిన తారు రోడ్డును రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కోటి రూపాయల వ్యయంతో అనుమంచిపల్లి ఎస్సీ కాలనీ నుండి గిన్నె చెరువు మీదగా బలుసుపాడు, త్రిపురవరం జంక్షన్ వరకు ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ఎస్సీ కాలనీ నుండి గిన్నె చెరువు వరకు కోటి రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టడం జరిగిందని, మిగిలిన నిర్మాణం గిన్నె చెరువు నుండి జంక్షన్ వరకు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అనుమంచిపల్లి గ్రామ సర్పంచ్ పానుగంటి లక్ష్మి త్రివేణి నాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఉపయోగం లేదు : టిడిపి

ప్రజాశక్తి - భవానీపురం : జగనన్న సురక్ష కార్యక్రమం ఒక బూటకమని, రాష్ట్రాన్ని సీఎం జగన్ రెడ్డి సర్వనాశనం చేస్తున్నారని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి సాదరబోయిన ఏడుకొండలు ఘాటుగా విమర్శించారు. శనివారం తెలుగుదేశం పశ్చిమ కార్యాలయం (బుద్ధ వెంకన్న కార్యాలయం) లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడపగడపకు వైసిపి ప్రభుత్వం కార్యక్రమం విఫలం కావడంతో ఈ నాటకానికి జగన్ తెర తీసారని విమర్శించారు. ఈ సురక్ష కార్యక్రమం వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. రాష్ట్రంలో హత్యలు, దోపిడీలు, మానభంగాలు, అరాచకాలు పెరిగిపోయాయని ఏడుకొండలు ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో రాష్ట్ర ప్రజానీకం అనేక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. దళితులపై దాడులు పెరిగిపోయానని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు ఈగల సాంబశివరావు, జగదీష్, బి సత్తిబాబు ,చిట్టి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారమే 'జగనన్న సురక్ష' లక్ష్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనేది ఈ పథకం ముఖ్య లక్ష్యమని వైసీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి మైలవరపు దుర్గారావు చెప్పారు. శనివారం 44వ డివిజన్‌లోని లేబర్ కాలనీ కళ్యాణ మండపంలో జగనన్న సురక్ష ట్రైనింగ్ కార్యక్రమం డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి, డివిజన్ స్పెషల్ ఆఫీసర్ ఎం. రాజా ఆధ్వర్యంలో జరిగింది. జగనన్న సురక్ష కార్యక్రమంపై 139, 156, 157, 158 సచివాలయంల కన్వీనర్లు, వాలంటరీస్, గహ సారధులకు యాప్ మీద ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ జగనన్న సురక్ష యాప్ మూడో తేదీ నుండి వాలంటీర్లకు వస్తుందని, ఈ యాప్ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం పేర్కొన్న 11 సర్వీసుల మీద వాళ్ళకి ఏదైతే అవసరం ఉందో ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేయడం జరుగుతుందని వివరించారు. కుల ధ్రువీకరణ, ఆదాయ, జనన, మరణ, వివాహ, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలను, అలాగే మ్యుటేషన్ లావాదేవీలు, ఆధార్‌కు ఫోన్ నెంబర్ అనుసంధానం, పంట సాగు హక్కు కార్డు, రైస్ కార్డు స్ప్లిట్టింగ్, హౌస్ హోల్డ్ స్ప్లిట్టింగ్ వంటి 11 రకాల సేవలు ఉచితమని చెప్పారు. ఎవరైతే స్లాట్ బుక్ చేస్తున్నారో వారికి టోకెన్ నెంబర్ జనరేట్ చేయడం జరుగుతుందని, ఈ టోకెన్ నెంబర్ తీసుకొని జూలై నెల 10న లేబర్ కాలనీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేయనున్న జగనన్న సురక్ష క్యాంప్‌లో ఏదైతే స్లాట్ ద్వారా బుక్ చేశారో ఆ సర్టిఫికెట్ ఎటువంటి రుసుము చెల్లించకుండా అదే రోజు నేరుగా ఆ సర్టిఫికెట్స్ తీసుకో వచ్చని వివరించారు. కావున ఈ అవకాశం 44 డివిజన్‌లోని ప్రతి ఒక్కరు కూడా వినియోగించుకోవాలని దుర్గారావు కోరారు. **ప్రజాశక్తి-విజయవాడ :** 15వ డివిజన్ రామలింగేశ్వర్ నగర్‌లో ఉన్న 71, 72 సచివాలయాలపైన ఉన్న ఆఫీసులో "జగనన్న సురక్ష" కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ మాట్లాడుతూ...జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అధికారులు విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, వివిధ సర్టిఫికెట్స్ అందలేదో అటువంటి వారిని గుర్తించి, తక్షణమే మంజూరయ్యేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చల్లారావు, జోనల్ కమిషనర్ కృష్ణ, స్పెషల్ ఆఫీసర్ సోమరాజు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** మండలంలో 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివద్ధి అధికారి బి. వై. విష్ణు ప్రసాద్ తెలిపారు. శనివారం నాడు రెడ్డిగూడెం మండల కేంద్రం దళితవాడలో ఆయన' 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎండిఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించేందుకు చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హ్వుకైన వారందరికీ లబ్ధి చేకూరుతుందని ఆయన తెలిపారు. **ప్రజాశక్తి- కంచికచర్ల :** ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం పై వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్ లు సిబ్బంది కి శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో కె బాల శంకరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్నా, ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్న వారిని గుర్తించి సంక్షేమ పథకాలను అందించేందుకు జగనన్న సురక్ష పేరుతో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు.అర్హులైన ఏ ఒక్కరు ప్రభుత్వ సేవలు అందలేదని, లబ్ధి పొందలేదని చెప్పే అవకాశం ఉండకూడదన్నదే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమన్నారు. ప్రతి పేదవాడికి మంచి జరగాలన్న తపన, తాపత్రయంతో అడుగులు ముందుకు వేస్తున్నామని, ఇలాంటి ప్రభుత్వం దేశ చరిత్రలో ఎక్కడా లేదన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిపి బషీర్, గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత , ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు,జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి , వైస్ ఎంపిపి బండి మల్లిఖార్జన్, నాయకులు కాలవ వాసుదేవరావు, చింతా రవి, నంబూరు పెదబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి- నందిగామ :** నందిగామ పట్టణంలోని ఒకటో సచివాలయం పరిధిలో శనివారం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం "జగనన్న సురక్ష" ప్రత్యేక క్యాంపెయిన్‌ను పరిశీలించారు. అనంతరం సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్ధిదారులు ,వారు పొందుతున్న ప్రభుత్వ పథకాలు, తదితర అంశాలపై పలువురు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సచివాలయముల ద్వారా పౌరులకు అందచేయుచున్న పలు రకాల పౌర సేవలకు సంబంధించిన దవీకరణ పత్రములను ఈ జగనన్న సురక్షా ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఉచితముగా అందించనున్నట్లు తెలిపారు. అనంతరం వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



భవానీపురంలో మాట్లాడుతున్న మైలవరపు దుర్గారావు




కంచికచర్లలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి అరుణ్‌కుమార్



విజయవాడలో అవగాహన కల్పిస్తున్న బెల్లందుర్గ

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ.2.50 లక్షల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శనివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలో ఇప్పటివరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా 407 మంది లబ్ధిదారులకు రూ.2.10 కోట్ల విలువ గల చెక్కులను అందజేశామని, 79 మంది లబ్ధిదారులకు ఎల్.వో.సి ద్వారా వైద్యానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో 108, 104 నూతన వాహనాలను ప్రవేశపెట్టడంతో పాటు ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని కూడా వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.



ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-గంపలగూడెం : నెమలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని స్థానిక విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు పరిశీలించారు. ఆయన శనివారం సాధారణ తనిఖీల భాగంగా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా భోజనాన్ని రుచి చూచి సంతప్తి చెందారు. అనంతరం కొనసాగుతున్న నాడు - నేడు పనులు, పాఠశాల విద్యార్థుల పెంపు, ఇతరత్రా అంశాలపై పాఠశాల హెచ్ఎం డి చంద్రం ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగులు పనితీరును మెరుగుపర్చుకోవాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-వత్సవాయి : ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పనితీరు మెరుగుపరచు కోవాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో సిహెచ్ చెన్నారావు అన్నారు. మండల కేంద్రమైన ఛాయలు మండల పరిషత్ కార్యాలయం నందు సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, వీఆర్వోలు, గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరికి అవసరమైన వారికి కులధ్రువీకరణ, ఆదాయ, వివాహ సర్టిఫికెట్ కుటుంబ సభ్యుల వివరాలు ధ్రువీకరణ పత్రం, ఆధార్ నెంబర్ ఫోన్ నెంబర్ తో లింకు చేయించడం, రేషన్ కార్డులో చేర్పులు మార్పులు చేయించడం, టైటిల్ డేట్స్ ఇవ్వడం, కౌలు రైతు ధ్రువీకరణ పత్రం ఇప్పించటం, తదితర సర్టిఫికెట్లు ప్రజలకు అందించాలని అన్నారు. రోజుకి ఒక్కొక్క వాలంటీరు 10 గహాలను సందర్శించి వారికి అవసరమైన వివరాలను సేకరించి వారికి అందించాలని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శులతో పాటు సచివాలయ సిబ్బంది 540 పనులను చేయాలని, పనితీరుపై పర్యవేక్షణ ఉంచాలని కోరారు. వత్సవాయి మండలంలో నూటికి నూరు శాతం ఫలితాలు వచ్చే విధంగా అందరూ కషి చేయాలని పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయ సూపరిడెంట్ బొల్లా రాజు, డిప్యూటీ తాసిల్దార్ రవి పాల్గొన్నారు.

వాసుని చైర్మన్‌గా నియమిస్తాం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : తాను ఇచ్చిన మాట తప్పనని, మడమ తిప్పే ప్రసక్తి లేదని ఇచ్చిన మాట ప్రకారం జంగాల శ్రీనివాసరావు (వాసు) ని పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ గా నియమించి తీరుతానని ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. శుక్రవారం జగ్గయ్యపేటలో బి కన్వెన్షన్ హాల్ లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీసీలంతాఐక్యతగా ఉండి మరోసారి జగనన్న గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు, యాదవ సంఘం నాయకులు సామినేని ఉదయభానుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోవైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, సర్పంచ్ పొదిల సత్యనారాయణ, సర్పంచ్ గుడారు పేరయ్య, జగ్గయ్యపేట పట్టణం యువజన విభాగం అధ్యక్షులుఆవాల భవాని ప్రసాద్, జగ్గయ్యపేట మండలం సచివాలయం కన్వీనర్లు దొంగల జానకి రమయ్య, పోతుమర్తి స్వామి, మువ్వా రాము పాల్గొన్నారు.

కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-వీరులపాడు : మండల పరిధిలోని నరసింహారావుపాలెం గ్రామంలో నూతన కుట్టుమిషన్ ట్రైనింగ్ సెంటర్‌ను గ్రామ సర్పంచ్ బొమ్మిశెట్టి దుర్గా దేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని యువతులు, మహిళలందరూ ఖాళీ సమయాల్లో కుట్టు మిషను నేర్చుకోవడం వలన ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బొమ్మిశెట్టి భాస్కరరావు , పంచాయతీ కార్యదర్శి ముప్పాళ్ల కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు పసుపులేటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి : చిన్నంశెట్టి రాజు

ప్రజాశక్తి - గుడివాడ

జిల్లాలోని వయోవృద్ధులు, తల్లిదండ్రులు, వికలాంగులు చట్టాలు, పథకాలపై అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాలని మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం గుడివాడలోని వీకేఆర్ వీఎన్బి ఏ జీకే ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా పరిపాలన యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో నూతన తరహా న్యాయ సేవల శిబిరం శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చిన్నంశెట్టి రాజు మాట్లాడారు. ఎవరికైనా అన్యాయం జరిగితే ఆదుకునేందుకు న్యాయ సేవాధికార సంస్థ, ప్రభుత్వ శాఖలు ఉన్నాయన్నారు. పిల్లలకు ఏ ఆస్తిపాస్తులు ఉన్నా లేకపోయినా తమ తల్లిదండ్రులను పోషించాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. జిల్లా న్యాయ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వి.రామకృష్ణయ్య మాట్లాడుతూ చట్టం దృష్టిలో అందరూ సమానమని రాజ్యాంగం కల్పించిన హక్కులు న్యాయం అందరికీ అందాలన్నదే ముఖ్య ఉద్దేశం అన్నారు. గుడివాడ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 11వ జిల్లా జడ్జి జి సుబ్రమణ్యం మాట్లాడుతూ 2007లో భారత ప్రభుత్వ చట్టం ప్రకారం తల్లిదండ్రులు తమ పిల్లలనుండి మనోవర్తి పొందే అవకాశం ఉందన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, డి.ఎస్.పి శ్రీకాంత్, ఉపవిద్యాధికారి సుబ్బారావు, వయోవృద్ధులు, వికలాంగుల శాఖ ఏడి కామరాజు తమ శాఖల ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. తొలుత వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ప్రభుత్వ శాఖలు వివిధ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఏర్పాటుచేసిన 22 ప్రదర్శనశాలలను న్యాయమూర్తులు అతిథులు సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా గృహ నిర్మాణం కోసం మోపిదేవి మండలానికి చెందిన 9 మంది వయోవృద్ధులకు రూ.5.67 లక్షల నమూనా చెక్కును అందజేశారు. అలాగే మొవ్వ మండలానికి చెందిన ఐదుగురు వృద్ధులకు రూ.3.12 లక్షల చెక్కును అందజేశారు. వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ద్వారా 113 చక్రాల స్కూటర్లు, రెండు లాప్టాప్‌లు, ఒక టచ్ ఫోను, ఐదుగురికి వినికిడి యంత్రాలను అతిథులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు పి. గాయత్రి, నాగలక్ష్మి, గుడివాడ భార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. శ్రీనివాసులు, డి ఆర్ డి ఎ పి డి పిఎస్ ఆర్ ప్రసాద్ మైనార్టీ సంక్షేమ, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, గుడివాడ ఆర్డిఓ పద్మావతి తదితర అధికారులు పాల్గొన్నారు.



నమూనా చెక్కును అందజేస్తున్న చిన్నంశెట్టిరాజు

రైతుసంఘం మహాధర్నా గోడపత్రికల ఆవిష్కరణ

కంకిపాడు : రైతాంగ సమస్యలు పరిష్కారానికై ఈనెల 30న ఉదయం 10 గంటలకు విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ రైతు సంఘం కంకిపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో కంకిపాడులోని సంఘ కార్యాలయంలో గోడ పత్రికలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం కంకిపాడు మండల అధ్యక్ష కార్యదర్శులు పి.దుర్గారావు, వి.శివశంకర్ మాట్లాడుతూ గతేడాది పంటలు నష్టపోయిన రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల భీమా వెంటనే విడుదల చేయాలని కోరారు. రైతుకు అయిన ఖర్చుకు అదనంగా 50 శాతం కలిపి కనీసం మద్దతు ధర నిర్ణయించాలనీ, సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి కావడానికి అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు యలమంచిలి నాగేశ్వరరావు, చిక్కవరపు శ్రీహరి, కొల్లి రామకృష్ణారెడ్డి, వి.శ్రీకష్ణ [illegible], వి.వెంకటేశ్వరావు,జి.వి.శాస్త్రి, సాంబశివరావు, వి.మరియదాసు, సీఐటీయూ మండల కార్యదర్శి తాడంకి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న నాయకులు

వేణుగోపాల్‌కు మాతృ వియోగం

అవనిగడ్డ : జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ తల్లి రాయిపూడి అన్నపూర్ణమ్మ(75) మృతి చెందారు. ఆమె శుక్రవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందినట్లు ఆమె కుమారుడు, న్యాయవాది వేణుగోపాల్ తెలిపారు. అన్నపూర్ణమ్మ మృతికి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సంతాపం తెలిపారు.శనివారం ఉదయం భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు

బిల్డింగ్ వర్కర్‌కు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

గత మే నెల 10న మచిలీపట్నం మండలం చిన్నాపురం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు మురుగుడు మల్లి ప్రమాదవశాత్తు పని ప్రదేశంలో క్రింద పడిపోవటంతో కాలు విరిగింది. వెంకటరమణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం, చిన్నాపురం) ఆధ్వర్యలో శనివారం రూ.6,500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కె.బ్రహ్మారావు, కోశాధికారి ఎం.హనుమంతరావు, సిహెచ్ జయారావు, రాఘవేంద్రరావు, వినాయకరావు, వెంకటేశ్వర్లు, పర్వతాలు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'పై సర్వే పక్కాగా నిర్వహించాలి

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో జగనన్న సురక్ష పథకం సర్వే పక్కాగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ కోరారు. చల్లపల్లి మండలంలో శనివారం జరిగిన సర్వేను ఆమె పరిశీలించారు. **మచిలీపట్నం రూరల్ :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష సర్వే ని పక్కాగా పారదర్శకంగా నిర్వహించాలని మచిలీపట్నం మండల ప్రత్యేకధికారి, డ్వామా పిడి జి వి సూర్యనారాయణ స్పష్టం చేసారు. శనివారం స్థానిక డ్వామా కార్యాలయంలో జగనన్న సురక్ష పథకానికి సంబంధించి ఆయన సిబ్బంది, వాలంటీర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరగ్రహారం, రుద్రవరం గ్రామాలకు చెందిన వాలంటీర్స్ కి సురక్ష యాప్ కి సంబంధించి నిపుణుల ద్వారా శిక్షణ అందించారు. మండల పరిషత్ అభివద్ధి అధికారి ఎ. బాలకష్ణారావు, పంచాయతీ కార్యదర్సులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉంగుటూరు (గన్నవరం) : పైలెట్ ప్రాజెక్ట్‌గా ఉంగుటూరు సచివాలయాన్ని ఎంపిక చేసినట్లు ఎంపీడీవో శేషగిరిరావు తెలిపారు. సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు, డిప్యూటీ తహశీల్దారుతో ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. జులై 1న ఆముదాలపల్లి సచివాలయంలో సర్వే జరుగుతుందన్నారు.

పెదపారుపూడి : పెదపారుపూడి మండలంలోని యలమర్రు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం పై ముందస్తుగా ఎంపీడీవో టి. సీతామహాలక్ష్మి వాలంటీర్లతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జూలై ఒకటో తేదీ నుంచి నాలుగు వారాలపాటు గ్రామీణ ప్రాంతాల్లో కుల, ఆదాయ, జనన, మరణ, ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వాలంటీర్లు పాల్గొన్నారు.

చల్లపల్లి : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష సర్వే ని పక్కాగా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ గంజి శ్రీనివాసరావు సూచించారు. చల్లపల్లి సచివాలయం 1 లో జరుగుతున్న జగనన్న సురక్ష పథకానికి సంబంధించిన సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ తో సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే గోపాలకృష్ణ మండల పరిషత్ అభివద్ధి అధికారి చినరాట్నాలు , ఈఓఆర్డి బూరేపల్లి అశోక్ కుమార్, పంచాయితీ కార్యదర్శి పేర్ని మాధవేంద్రరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. జగనన్న సంరక్ష సర్వేను జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ పరిశీలించారు. పథకం వివరాల గురించి అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు.

గన్నవరం : అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ప్రయోజనం పొందాలన్న తపన తాపత్రయం ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్న పరిష్కరించాలన్న చిత్తశుద్ధితో చేపట్టిందే జగనన్న సురక్ష కార్యక్రమం అని ఎంపీడీఓ శేషగిరిరావు తెలిపారు. దీనిలో భాగంగా శనివారం కొయ్యగూ రపాడు గ్రామంలో వాలంటరీలు సచివాలయ స్టాపుతో క్షేత్రస్థాయిలో డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను అందరికీ అర్థం అయ్యేలా చెప్పారు.



చల్లపల్లిలో



మచిలీపట్నం రూరల్‌లో



పెదపారుపూడిలో



ఉంగుటూరు మండలంలో

తెలుగు భాష జీవశక్తిని పెంచుతుంది: బుద్ధప్రసాద్

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

జీవశక్తిని పెంచేది తెలుగు భాష అని పూర్వపు ఉప సభాపతి డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. కావ్య కళా ప్రపూర్ణ డాక్టర్ చింతలపాటి మురళీకృష్ణ రాసిన తెలుగు తేజం కావ్యం స్థానిక మహతి ఆడిటోరియంలో శనివారం సాయంత్రం ఆయన ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తెలుగు సాంకేతిక పరంగా విశ్వవ్యాప్తం అవుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. తెలుగు తేజం పుస్తకం విద్యార్థుల నుంచి పెద్దల వరకు అందరికీ ఉపయోగకరమన్నారు. తెలుగు చరిత్ర తెలుగు పలుకుబడి సంప్రదాయం, సంపద, సవాళ్లు వంటి వివరాలతో పరిష్కారాలు చూపుతూ అందించిన ఒక గొప్ప సందేశాత్మకమైన కావ్యమని అభివర్ణించారు. సాహితీవేత్త డాక్టర్ బి ధన్వంతరి ఆచార్య అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ తెలుగు భాషాభివద్ధికి డాక్టర్ చింతలపాటి చేస్తున్న కృషిని ప్రశంసించారు. కావ్య రచయిత డాక్టర్ చింతలపాటి మురళీకష్ణ మాట్లాడుతూ బుద్ధ ప్రసాద్ ఆహ్వానానికి అనుగుణంగా వారం రోజుల్లో 150 పద్యాలతో తెలుగు తేజం కావ్యాన్ని అందించినట్టు చెప్పారు. వినూత్న చందస్సు ఉపయోగించినట్టు డాక్టర్ చింతలపాటి పేర్కొన్నారు. భావ తరంగిణి సంపాదకులు భవిష్య సభకు అధ్యక్షత వహించారు. సభలో కాళీపట్నపు ఉమ, కారుమూరి రాజేంద్రప్రసాద్, ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మండలి బుద్ధప్రసాద్ తదితరులు

భావిపౌరులుగా తయారుకావాలి

వల్లూరుపాలెం సర్పంచ్ కొనకాల రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అంగన్వాడీ బడుల్లో చిన్నారులకు మెరుగైన, నాణ్యమైన పౌష్టికాహారంతోపాటు మంచి చదువు, క్రమశిక్షణ నేర్పుతున్నారని వల్లూరుపాలెం గ్రామ సర్పంచ్ కొనకాల రాజ్యలక్ష్మి అన్నారు. తోట్లవల్లూరు మండలంలోని వల్లూరుపాలెంలో అంగన్వాడీ టీచర్ బి.మేరీసరిత ఆధ్వర్యంలో శనివారంనాడు ఘనంగా గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కొనకాల రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ కె.అనురాధ, తోట్లవల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి టి.సాయి ప్రసన్న హాజరై మాట్లాడారు. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ బాల్య దశ నుంచే పౌష్టికాహారం అందించడంతోపాటు క్రమశిక్షణ, విద్యాబుద్ధులు నేర్పించి పిల్లలను తీర్చిదిద్దడానికి అంగన్వాడీ కేంద్రాలు ఎంతో దోహదపడుతున్నాయన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పరిపూర్ణమైన పౌష్టికాహారం అందుతోందన్నారు. అతిథుల చేతులమీదుగా శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. అంగన్వాడీ టీచర్లు కె.మణిమ్మ, ఎన్.రాజ్యలక్ష్మి, ఆర్.బుజ్జి, పాఠశాల హెచ్.ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.



అంగన్వాడీ పిల్లలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న అతిథులు

శరవేగంగా చెరువు అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పర్యాటక కేంద్రంగా జగ్గయ్యపేట చెరువు అభివద్ధి పనులను ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను శనివారం పర్యవేక్షించారు. చెరువు బజార్ వార్డు పర్యటనలో భాగంగా చెరువు వద్ద జరుగుతున్న నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లా డుతూ చెరువు అభివద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, జిల్లాలో మేటి పర్యాటక కేంద్రంగా జగ్గయ్యపేటను అభివద్ధి చేయడమే ధ్యేయంగా ముందుకు వెళు తున్నామని తెలిపారు. దానిలో భాగంగా 10 కోట్ల రూపాయలతో చేపట్టిన చెరువు అభివద్ధి ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకొని పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా 35 లక్షల రూపాయలతో చెరువు అలుగు వద్ద వంతెన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఈ రెండు నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు పూర్తిచేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ కౌన్సిలర్లు తన్నీరు నాగేంద్ర, కాశీ కిషోర్ పాల్గొన్నారు.

లేగ దూడల అందాల పోటీలు



ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం, ముష్టికుంట్ల గ్రా మంలో ఆంధ్రప్రదేశ్ పశుగణా భివద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేగ దూడల అందాల పోటీ నిర్వహించారు. గేదెలు ఆరో గ్యకరమైన పాడి గేదెలుగా వద్ధి చెం దాలంటే పెయ్య దూడ పుట్టినరోజు నుండి నెల రోజుల తల్లి పాలు రెండు పూటలా కడుపునిండా తాగించాలని, ఆతర్వాత రెండు నెలలు పాటు ఒక మోతాదులో తాపించి పోషకాలతో కూడిన గడ్డి, దాణా ఇవ్వాలని, పశు గణాభివద్ధి సంస్థ గన్నవరం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో తిరువూరు ఎడిఎ డా క్టర్ సింగ్, డాక్టర్లు అభి లాష్, శ్వేత, స్వప్న సిబ్బంది, సర్పంచ్ గొల్ల మందల కోటయ్య, పాల ఉత్పత్తిదారు ల సంఘ అధ్యక్షులు గద్దె అనిల్, కష్ణా మిల్క్ యూని యన్ డైరెక్టర్ గద్దె రంగా రావు తదిత రులు పాల్గొన్నారు. అందాల పోటీల్లో పరిపుష్టి ఆరోగ్యంతో ఉన్న దూడలను గుర్తించి సంబంధిత రైతులకు బహుమతులు అందజేశా రు.

యూటిఎఫ్ ఆధ్వర్యంలో వీడ్కోలు సత్కారం



ప్రజాశక్తి-రెడ్డిగూడెం : ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో రెడ్డిగూడెం మండలంలో తమ సేవలు అందించి వివిధ మండలా లకు బదిలీపై వెళ్లిన మిత్రులు డి శేషగిరి, ఎస్-ఎస్ సుజాత, ఎం బాల కోటేశ్వరరావు, జి రవినాథ్, బి నాగరాజు నాయక్ లకు యూటీఎఫ్ రెడ్డిగూడెం మండల శాఖ వీడ్కోల సత్కార్యం చేసింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి భవాని, రెడ్డిగూడెం మండల శాఖ అధ్యక్షులు పిల్లి సుబ్రహ్మణ్యం, కోశాధికారి మల్లాది తిరుపతి రావు, కార్యదర్శులు జి సుధారాణి, మల్లవల్లి వెంకట సుబ్బారావు, కట్ట విజయకుమార్, పూర్వ మండల విద్యాశాఖ అధికారి పి రఘురాం డేటా ఎంట్రీ ఆపరేటర్ కే శ్రీనివాస రావు పాల్గొన్నారు.

సీతారావమ్మకు పలువురు నివాళి



ప్రజాశక్తి -తిరువూరు : పాతతిరువూరు మునసూ బ్(కరణం) స్వర్గీయ యంద్రాతి రామాంజనేయు లు సతీమణి సీతారావమ్మ (95) గుండెపోటుతో మతిచెందారు. సంపూర్ణ ఆరోగ్యంగానే ఉన్న ఆమె 15 నిమిషాల వరకు పెద్ద కొడుకు రామారావు మాస్టర్ తో మాట్లాడారని, ఆయన ఇంటికెళ్లి వచ్చేలో పులో మతి చెంద టం బాధాకరంగా ఉందని మనుమడు కిరణ్ తెలిపారు. ఆమెకు ఐదుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు. మత దేహాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బి.ఆర్.తులసీరావు, సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం, ఎస్వీ.భద్రం, టిడిపి సీనియర్ నాయకులు తాళ్లూరి రామారావు, సంకురాత్రి జనార్ధన్‌రావు, ఆపార్టీ పట్టణ అధ్య క్షులు బొమ్మసాని మహేష్ తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు.

రైతు సంఘం మహాధర్నా వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



చందర్లపాడులో...



గంపలగూడెంలో...

ప్రజాశక్తి-చందర్లపాడు : మండల కేంద్రమైన చందర్లపాడులో ఈ నెల 30వ తేదీన రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగు ధర్నాను జయప్రదం చేయాలని గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ గత ఏడాది పంటలు నష్టపోయిన రైతులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల భీమా వెంటనే విడుదల చేయాలని, రైతుకు అయిన ఖర్చుకు అదనంగా 50 శతం కలిపి కనీస మద్దతు ధరలు నిర్ణయించాలని, సాగునీటి ప్రాజెక్టులన్ని పూర్తి కావడానికి అవసరమైన నిధులన్నీ వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించవద్దని,నకిలీ విత్తనాలు చలామణిలోకి రాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, విత్తన చట్టం చేయాలని, ఉద్యానవన పంటలకు సబ్సిడీపై పరికరాలు, నష్టపరిహారాలు, మద్దతు ధరలు పంటల భీమా ఇవ్వాలని మొదలైన డిమాండ్ల సాధనకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూన్ 30వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడలో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల అధ్యక్షుడు జి.ఏడుకొండలు,రైతు సంఘం నాయకులు రాయిడి వెంకటేశ్వరరావు, నాగినేని వెంకట రామారావు,తోట రామారావు,షేక్ హుస్సేన్, షేక్ ఉద్దండు , కాశీం తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం మహాధర్నాను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి- గంపలగూడెం : ఈనెల 30వ తేదీన విజయవాడలో జరిగే రైతు సంఘాల మహాధర్నాను విజయవంతం చేయాలని ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం నాయకులు సిహెచ్ వీరారెడ్డి ,ఎం వెంకటరెడ్డిలు తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక రైతు సంఘం కార్యాలయం వద్ద సదరు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పంటలు నష్టపోయిన రైతులందరికీ ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని, దానితోపాటు పంటల భీమా చెల్లించాలని తెలిపారు. రైతుకు అయన ఖర్చు కు అదనంగా 50% కలిపి కనీస మద్దతు ధరలు నిర్ణయించాలని ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కౌలు రైతుల సంఘం అధ్యక్షుడు గువ్వల సీతారామిరెడ్డి, ప్రజాసంఘాల నాయకులు జానపాటి వెంకటేశ్వరరావు, మీసాల గోపాలకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

టైలరింగ్ శిక్షణా కేంద్రం ప్రారంభం



కార్యక్రమంలో పాల్గొన్న నిర్వాహకులు, మహిళలు

ప్రజాశక్తి-సింగ్‌నగర్ : రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్, ఎంబి విజ్ఞాన కేంద్రం, ఐద్వా ఆధ్వర్యంలో ప్రకాష్‌నగర్‌లో టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని అధ్యక్షులు ఎం. కృష్ణప్రభు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే వారు అనుకున్నది సాధించగలుగుతారన్నారు. మహిళలు స్వతంత్రంగా జీవించడానికి, ఆర్థికంగా అభివద్ధి కావడానికి రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిట్ టౌన్ ఎప్పుడు సహాయం చేస్తుందన్నారు. ఎంబి విజ్ఞాన కేంద్రం మహిళా విభాగం కన్వీనర్ పి. విజయ మాట్లాడుతూ ఎంబి విజ్ఞాన కేంద్రం మహిళలు, యువత, విద్యార్థులకు వివిధ రకాల శిక్షణా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఐద్వా విజయవాడ సెంట్రల్ నగర కమిటీ కార్యదర్శి ఝాన్సీ మాట్లాడుతూ ప్రకాష్ నగర్ మోటూరి హనుమంతరావు భవన్లో గతంలో 35 మందికి ట్కెలరింగ్ శిక్షణ ఇచ్చి రోటరీ క్లబ్ వారి సహకారంతో మెషిన్లు కూడా అందించామన్నారు. ఇక్కడ జరిగే శిక్షణకు ఐద్వా స్థానిక బాధ్యులందరూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ చీఫ్ అడ్వైజర్ టి. కిషన్ బాబు, వైస్ ప్రెసిడెంట్ బి రామ్‌మోహన్‌రెడ్డి, ఎం.బి. విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు యువి రామరాజు, ఐద్వా నాయకులు సుజాత, అరుణ, నిర్మల, జమలమ్మ తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి - భవానీపురం : ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయాలకు జి.ఓ. నెంబర్ 665 ప్రకారం ధూప దీప నైవేద్యం కింద రూ. 5 వేలు అందించే పథకం అమలు చేయాలని 26 జిల్లాల ఎండోమెంట్ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సందర్భంగా శనివారం గొల్లపూడిలోని బి.సి. భవన్‌లో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో చైర్మన్ తోలేటి శ్రీకాంత్ మాట్లాడుతూ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయాల్లో రాష్ట్రంలో అనేక చోట్ల ఇబ్బందులు ఉన్న విషయం ప్రభుత్వం గుర్తించి దూప దీప నైవేద్యం కింద రూ. 5 వేలు పథకం అమలు చేయటం ఎంతో ఉపయోగం అన్నారు. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ అధ్యక్షులు ఆరికట్ల గోవర్ధన శాస్త్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయం యావత్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి భక్తులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. పురోహితులు కుల మతాలకు అతీతంగా రాష్ట్రంలో అనేక చోట్ల దేవాలయాలను భక్తులు నిర్మించారని, ఈరోజు అవి అభివద్ధికి ప్రభుత్వం నిర్ణయం మంచి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ కార్యాలయం కార్యదర్శి ఇదుమకంటి జనార్ధన శాస్త్రి, కష్ణా జిల్లా కార్యదర్శి రామడుగు వాసు శర్మ, మార్తి మధు బాబు, బంగారు కళ్యాణ్ చారి, కపిలేశ్వరపు వెంకట నాగ మణీ కంటచారి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : జడ్జి



మాట్లాడుతున్న అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల జుజ్జూరు రోడ్డులో గల శ్రీ అక్షర హైస్కూల్ లో శనివారం మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నందిగామ 16 వ అదనపు జిల్లా జడ్జి వి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి, చట్ట ప్రకారం నడుచుకోవాలన్నారు. విద్యార్థి దశలో చదువు తో పాటు చట్టాలపై అవగాహన కలిగి, నిబంధనలు ప్రకారం నడుచుకోవాలన్నారు. తోటి విద్యార్థులను ప్రేమించటం, పెద్దల పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో తోటి విద్యార్థులను ఈవినింగ్ చేసినా, ర్యాగింగ్ చేసిన చట్టం పరంగా శిక్షార్హులౌతారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ పివియస్ సుబ్రహ్మణ్యం, కళాశాల కరస్పాండెంట్ కాసరగడ్డ రామారావు, బార్ అసోసియేషన్ సభ్యులు ఈ రంగారావు, తదితరులు పాల్గొన్నారు

టిటిడి అన్నదానానికి 10 టన్నుల కూరగాయల వితరణ



జెండా ఊపి వాహనాన్ని ప్రారంభిస్తున్న ప్రముఖ పారిశ్రామికవేత్త నూతక్కి శ్రీరామ కృష్ణ, ప్రముఖ వైద్యులు డాక్టర్ తుమ్మల రాజేశ్వరరావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తి ం ు వ ు ల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుమల శ్రీ వేంగమాంబ సత్రంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి తాడేపల్లిలోని గౌతమి రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్‌కు చెందిన ఆదర్శ రైతు మరాడ నాగేంద్ర రావు, సత్యశ్రీ దంపతుల సహకారంతో రూ.50 వేలతో 10 టన్నుల కూరగాయలను పంపారు. శనివారం తిరుమలకు వెళ్లే కూరగాయల వాహనానికి వేద పండితులు పూజాది కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ప్రముఖ పారిశ్రామికవేత్త నూతక్కి శ్రీరామ కృష్ణ, ప్రముఖ వైద్యులు డాక్టర్ తుమ్మల రాజేశ్వరరావు జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి.దుర్గా ప్రసాద్, మేదరమెట్ల శ్రీనివాస్, నూతక్కి శ్రీనివాస్, రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులు ఉయ్యూరు కోటేశ్వరరావు, రామారావు రామమోహన్ రావు, మండవ శ్రీనివాస్, అడబాల సత్యనారాయణ, ఉమ్మడిశెట్టి వాసు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం

మేకవానిపాలెం లేఅవుట్ సందర్శనలో కలెక్టర్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

పేద, మధ్యతరగతి ప్రజల కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం బాధ్యత తీసుకుందని కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఆయన మచిలీపట్నం మండల పరిధిలోని మేకవానిపాలెం గ్రామంలో జగనన్న లేఅవుట్‌లో నిర్మాణం పూర్తయిన పలు గృహాలను ఆయన స్వయంగా వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన లేఔట్‌లో మొత్తం 7.76 ఎకరాల విస్తీర్ణంలో 268 ప్లాట్లు మంజూరు కాగా 196 ఇళ్లు కేటాయించబడ్డాయన్నారు. 136 ఇళ్ళు బేస్మెంట్ లెవెల్ దశలో ఉన్నాయని, 66 గృహాలు పూర్తయ్యాయన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాఉబ

లే అవుట్లో మెరక చేయడానికి రూ.42 లక్షలు, నీటి సరఫరా నిమిత్తం రూ.8.75 లక్షలు కేటాయించారన్నారు. అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి రూ.8.62 లక్షలను ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. ఇంటి నిర్మాణాల పనులు మరింత వేగవంతంగా జరిగేందుకు లబ్ధిదారులు సహకరించాలని సూచించారు. అనంతరం ఆయన లబ్ధిదారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే నెలలో మరిన్ని ఇళ్ల నిర్మాణాలు జరగాలని, నీటి వసతి ఈ లేఔట్ లో త్వరగా కల్పించాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ సత్యనారాయణ రాజు, డి.నాగరాజులకు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మేకావానిపాలెం గ్రామ సచివాలయానికి వెళ్లి సురక్ష పథకం గూర్చి వాకబు చేశారు. జగనన్న సురక్ష ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఆయా పథకాల అమలు చేయడం కోసం సమర్థతతో కూడిన పనితీరు ప్రదర్శించాల్సిందన్నారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడారు. ఈకార్యక్రమంలో మేకవానిపాలెం మాజీ సర్పంచ్ మేకా శ్రీనివాసరావు, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ తోట సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జివి సూర్యనారాయణ, ఆర్డీవో ఐ. కిషోర్, మచిలీపట్నం తహశీల్దార్ శ్రీవిద్య, ఎంపీడీవో బాలకృష్ణ, ఈ ఓ ఆర్ డి ఇంచార్జ్, సెక్రటరీ జి.నరసింహారావు, ఆర్ఐ యాకూబ్, పలువురు లబ్ధిదారులు, వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవల్లో వాసవి క్లబ్ ముందంజ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

వాసవి క్లబ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ ప్రోగ్రాం (ఉదయస్త మాన సేవలో) భాగంగా 25 వేలు సేవా కార్యక్రమాలు నిర్వహించి గోల్డ్ మెడల్స్ సాధించినట్లు వాసవి క్లబ్


మహిళలకు చీరలు పంపిణీచేస్తున్న వాసవి క్లబ్ ప్రతినిధులు

మండల అధ్యక్షురాలు కొల్లిపర అనసూయ తెలిపారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. గుడ్లవల్లేరు గ్రామం ఎంట్రన్స్‌లో స్వాగతం బోర్డ్ ఏర్పాటు చేశారు. రైతులకు వ్యవసాయానికి అవసరమైన ఎరువులను పంపిణీచేశారు. విశ్రాంత ఆర్మీ జవాను జంగం మోహన్‌రావుకు నూతన వస్త్రాలు బహూకరించి ఘనంగా సన్మానించారు. 12 మంది నిరుపేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. పేద ఆర్య వైశ్య కుటుంబానికి నెల వారి నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మహంకాళి మురళీధర్, ప్రత్యేక అతిథిగా చారుగుండ్ల రమేష్ బాబు, కొనకళ్ల జగదీష్, చిట్టూరి శ్రీనివాసరావు, బిజెవి మురళీకృష్ణ, గాదె మోహనబాబు, కె.వి.కుటుంబరావు, డిఎన్‌వి.సుదర్శన్, కార్యదర్శి చిట్టూరి కామేశ్వరి, కోశాధికారి కొప్పురావూరి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ పుట్టిన రోజు వేడుకలు

ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని తాడేపల్లిలో ప్రముఖ రాజకీయ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్ పుట్టిన రోజు వేడుకలను ఆయన అభిమానులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. చంద్రబోస్ యూత్ ఏర్పాటు చేసిన కేక్‌ను మాజీ సర్పంచ్ దండమూడి శివనాగేశ్వరరావు కట్ చేసి



పరుచూరి సుభాష్ చంద్రబోస్ కు తినిపించారు. అనంతరం ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. స్వీట్లు, కేకులను ప్రజలకు పంపిణీ చేశారు. అంబటి వెంకటేశ్వరరావు, అరవపల్లి బాపనయ్య, కుంపటి సుబ్బారావు, కుంపటి ఉదయ్, జుజ్జవరపు శ్రీకాంత్, కొమ్ముకూరి ఆదాము, కొండేటి వెంకయ్య, జుజ్జవరపు వీరరాఘవులు, కొండేటి మురళీ, కొడాలి బాబురావు, కొడాలి చింతయ్య, కొడాలి సుధ, కొమ్ముకూరి రమేష్, కుంపటి వీరరాఘవులు, కొల్లూరి నాగరాజు, కొండేటి సుధ, తోడేటి నాని, కొండేటి అశోక్, రాయపురపు అశోక్, కొండేటి బాలకష్ణ, చిలుమూరి ఫణి, కొడాలి రాజా, కొండేటి ప్రసాద్, చిల్ల అచ్చయ్య, చాట్రగడ్డ సుబ్బారావు, పలువురు మహిళలు, చిన్నారులు, పరుచూరి సుభాష్ చంద్రబోస్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** ప్రముఖ రాజకీయ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్ పుట్టినరోజు వేడుకలను శనివారం ఆయన యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చల్లపల్లి నిమ్మతోటలోని సీయోను వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. పుట్టినరోజు కేక్ కట్ చేసి వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకులు శీలం భాస్కరరావు మాట్లాడుతూ వృద్ధుల పట్ల ఆదరణతో పరుచూరి సుభాష్ చంద్రబోస్ పుట్టినరోజు వేడుకలను వృద్ధాశ్రమంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. గత రెండు సంవత్సరాలుగా వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకల సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పట్ల పరుచూరి సుభాష్ చంద్రబోస్ యూత్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పరుచూరి సుభాష్ చంద్రబోస్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌గా శ్రీ విద్య బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం తహశీల్దారుగా శ్రీ విద్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన



తహశీల్దార్ల సాధారణ బదిలీల్లో భాగంగా ఆమె మచిలీపట్నం తహశీల్దార్‌గా నియమితుయ్యారు. ఈ సందర్భంగా శ్రీ విద్య మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో, పారదర్శకంగా అమలుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించటం ద్వారా వాటిని వారు సద్వినియోగం చేసుకునేలా కృసిచేస్తామన్నారు. ప్రభుత్వ ధృవీకరణలు సకాలంలో ప్రజలకు అందేలా కృషిచేస్తానన్నారు. ఇప్పటివరకు తహశీల్దార్‌గా పనిచేసిన డి.సునీల్ బాబు బాపులపాడు మండల తహశీల్దార్‌గా బదిలీ అయ్యారు.

జడ్జి కృష్ణయ్య ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని వేమవరం గ్రామంలోని శ్రీ కొండాలమ్మ అమ్మవారిని కృష్ణాజిల్లా న్యాయ సేవ అధికార కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కెవిఆర్ కృష్ణయ్య శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శేషం గోపి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి శేష వస్త్రాలు, చిత్రపటం, ప్రసాదాన్ని అందజేశారు. దేవస్థాన కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్‌బాబు పాల్గొన్నారు.


జడ్జిని సత్కరిస్తున్న శేషం గోపి, సురేష్‌బాబు తదితరులు

అందుబాటు ధరల్లో భవన నిర్మాణ సామాగ్రి

వీరంకిలాకు ప్రసాద్ ట్రేడర్స్ అధినేత ప్రసాద్

ప్రజాశక్తి-పమిడిముక్కల

మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా భవన నిర్మాణ రంగంలో చోటుచేసుకున్న మార్పులకు అనుగుణంగా నాణ్యమైన భవన నిర్మాణ సామాగ్రి తమ వద్ద అందుబాటు ధరల్లో అందుబాటులో ఉన్నాయని పమిడిముక్కల మండలం వీరంకిలాకు గ్రామంలోని ప్రసాద్ ట్రేడర్స్ అధినేత ప్రసాద్ చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా పరిశీలిస్తే నేడు ప్రతిఒక్కరూ సొంతింటి కలను నిజం చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నారన్నారు. తనకున్న సంపాదనతో సొంటింటిని కట్టుకోవటానికి, లేదా కొనుగోలు చేయటానికి సిద్ధమవుతున్నారని చెప్పారు. పట్టణీకరణ, నగరీకరణ పెరుగుతున్న నేపధ్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజానీకం కూడా మంచి అధునాతన సౌకార్యాలతో కూడిన గృహాలను నిర్మించుకోవటానికి ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. రాష్ట్రప్రభుత్వం కూడా నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలకు పెద్దఎత్తున శ్రీకారం చుట్టిందన్నారు. ఇనుము, సిమెంటుతోపాటు ఇంటి



నిర్మాణానికి కావాల్సిన అన్ని రకాల భవన నిర్మాణ సామాగ్రి తమ దుకాణంలో సరసమైన ధరలకు విక్రయిస్తున్నామని ప్రసాద్ వి వ రి ం చా ర ు . పమిడిముక్కల, మంటాడ, నారాయణపురం, లంకపల్లి తదితర గ్రామాలకు చెందిన పలువురు తమ వద్ద భవన నిర్మాణ సామాగ్రిని ఎక్కువగా తీసుకెళ్తున్నారన్నారు. తమ వద్ద ఐరన్, సిమెంట్, రేకులు, రాళ్లు, ఇసుక, కంకరు, అన్ని రకాల గృహోపకరణ పరికరాలు విక్రయిస్తున్నామన్నారు. ఫిల్లర్ బాక్సులు, మిల్లర్లు అద్దెకు కూడా ఇస్తున్నామని తెలిపారు. భవన నిర్మాణ సామాగ్రి కావాల్సిన వారు వివరాలకు సెల్ : 9014119005, 8309322071లో సంప్రదించాలని ప్రసాద్ కోరారు.

ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ

ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదిగేందుకు డైరెక్ట్ మార్కెటింగ్ సెల్లింగ్ వారధిగా పనిచేస్తుందని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. వెస్టేజ్ డైరెక్ట్ మార్కెటింగ్ సెల్లింగ్ ద్వారా పుట్టి శ్రీనివాసరావు తీసుకున్న షిఫ్ట్ డిజైర్ కారును శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ రసాయనాలు కలిగి ఉన్న ఉత్పత్తులను వాడటం ద్వారా ఎక్కువమంది అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ఆర్గానిక్ ప్రొడక్ట్స్ వాడటం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చునన్నారు. దివిసీమలో వెస్టేజ్ ద్వారా ఐదుగురు కార్లు బహుమతిగా పొందటం శుభపరిణామన్నారు. రిస్కులేని వ్యాపారం చేయడం ద్వారా ఎలాంటి ఇబ్బందులు ఉండబోవన్నారు. సిడిపి ఈశ్వరుడు(చంద్ర) మాట్లాడుతూ సిస్టం ప్రకారం పనిచేస్తే వేస్టేజ్ ద్వారా ప్రతి ఒక్కరూ ప్రతినెలా లక్షలాది రూపాయల ఆదాయం డ్రీమ్ హౌస్ లగ్జరీ కారు తీసుకోవడం సులభమన్నారు. ఎపి తెలంగాణ యూత్ ఐకాన్ ఎం.చందు మాట్లాడుతూ వెస్టేజ్ ద్వారా ఆరోగ్యం, ఆదాయాన్ని పొందొచ్చునన్నారు. ఎలాంటి పెట్టుబడి లేకుండా లక్షలాది రూపాయలు ఆదాయం సొంతం చేసుకోవచ్చునన్నారు. అనంతరం వెస్టేజ్ కారు తీసుకున్న శ్రీనివాసరావు రజిని దంపతుల చేత కేక్ కట్ చేయించి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కారు తాళాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైమండ్ డైరెక్టర్ నల్లూరి లక్ష్మి, స్టార్ డైరెక్టర్లు దొంగల అంజి, యూనివర్సల్ క్రౌన్ డైరెక్టర్ ఎస్ఆర్కె పరిచే



కారు తాళాలను అందజేస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

నటేష్, ఎర్రారపు శ్రీనివాసరావు, స్టార్ డైరెక్టర్లు తుంగల అంజి, శ్రీ విద్యతో పాటు పలు ప్రాంతాల నుంచి వచ్చిన వెస్టేజ్ సిల్వర్ డైరెక్టర్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ భారాలపై ఎ.కొండూరులో నిరసన

ప్రజాశక్తి - ఎ. కొండూరు : పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శనివారం సిపిఎం ఆధ్వర్యంలో కొండూరు మండలం చీమలపాడు విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం మండల నాయకులు పానెం ఆనందరావు, రైతుసంఘం మండల కార్యదర్శి ఆళ్ల అమ్మిరెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరుసగా విద్యుత్ ఛార్జీలు పెంచుతూ ప్రజలపై భారాలు మోపుతోందని విమర్శించారు. యూజర్ ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు అనే పేరుతో యూనిట్‌కు 80 పైసల చొప్పున పెంచి ప్రజలను మోసం చేస్తోందన్నారు. కేంద్రం ప్రభుత్వం ఒత్తిడి మేరకు వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లను బిగిస్తూ రైతంగానికి తీరని అన్యాయం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో మొబైల్‌కు రీఛార్జ్ చేయించుకున్నట్లే భవిష్యత్తులో వ్యవసాయ మోటార్లకూ రీఛార్జ్ చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వెంటనే పెంచిన ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు పంబి వెంకటేశ్వరరావు, ఎస్.మోహన్‌రావు, జి.రాధా కృష్ణ, ఎస్.ఆనందరావు, పుల్లారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

30న విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా ధర్నా

విస్సన్నపేట : విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా ఈనెల 30వ తేదీన సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించాలని సిపిఎం, ప్రజా సంఘాల సమావేశం నిర్ణయించింది. సిపిఎం, ప్రజాసంఘాల సమావేశం శనివారం విస్సన్నపేట సుందరయ్య భవనంలో జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ వినియోగదారులపై వేస్తున్న భారాల గురించి ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. కస్టమర్ ఛార్జీలు, ట్రూ అప్ ఛార్జీలు ఇలా అనేక రకాలుగా ప్రజలపై ప్రభుత్వం భారాలను మోపుతోందన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పి.ఏడుకొండలు, గెద్దల రామకృష్ణ, వినుకొండ రంగారాణి, సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, కార్యదర్శి షేక్ బాషా, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మర్రిబోయిన అప్పారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సునీల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాగరాజు

జాబ్ మేళాలో 27 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

జిల్లా ఉపాధి కార్యాలయం (మోడల్ కెరీర్ సెంటర్), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు విజయవాడ జిల్లా ఉపాధి కార్యాలయంలో శనివారం నిర్వహించిన మినీ జాబ్ మేళాలో 27 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు జిల్లా ఉపాధి అధికారి డి.విక్టర్ బాబు తెలిపారు. ఈ మినీ జాబ్ మేళాలో 5 కంపెనీలు పాల్గొని విజయవాడ నుండి హాజరైన 52 మంది అభ్యర్థుల నుంచి 27 మందిని వివిధ కొలువులకు ఎంపిక చేశామన్నారు. ఈ జాబ్ మేళాలో ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, మెడ్ ప్లస్ ఫార్మసీ, ధవంత్ సోల్యూషన్స్, ఫ్లిప్ కార్ట్ మరియు నవత రోడ్ ట్రాన్స్ పోర్ట్ వంటి ప్రముఖ కంపెనీల్లో డెవలప్మెంట్ మేనేజర్స్ / ఏజెన్సీ మేనేజర్స్, ఫార్మసిస్ట్, సి ఎస్ ఎ / వేర్ హౌస్ అసిస్టెంట్, ఆడిట్ అసిస్టెంట్స్, టెలీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, డెలివరీ బాయ్స్, హెచ్ఆర్ రిక్రూటర్, వేర్ హౌస్ సూపర్వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్, హార్డ్ వేర్, కస్టమర్ కేర్ వంటి ఉద్యోగాలు లభించాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి డి.విక్టర్ బాబు, ఉప ఉపాధి అధికారి టి.జవహార్ బాబు, సీనియర్ అసిస్టెంట్ టి.విద్యాసాగర్, యంగ్ ప్రొఫెషనల్స్ కె.కృష్ణ కిశోర్, డాక్టర్ అమోల్ పరిహార్ తదితరులు పాల్గొన్నారు.

27న మినీ జాబ్ మేళా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ ఉదయం 10 గంటల నుంచి నగరంలోని గవర్నమెంట్ ఐటిఐ కాలేజీ ప్రాంగణంలోగల జిల్లా ఉపాధి కేంద్రంలో మినీ జాబ్ మేళా జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి,ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ, డిప్లొమా, డిగ్రీ, బి-టెక్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మినీ జాబ్ మేళాలో 5 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు https:// tinyurl.com/ Minijune ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు కోసం 9700092606/ 9603368324 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

జగనన్న సురక్షపై అవగాహన కల్పించండి

విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్

ప్రజాశక్తి - విజయవాడ : ప్రతి వాలంటీర్ తమ క్లస్టర్ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించి, వారికి అవసరమైన సర్టిఫికెట్లు ఇప్పించేందుకు సహాయపడాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 34వ డివిజన్ కేదారేశ్వరపేట, సిడబ్ల్యుసి గౌడౌన్ 6వ రోడ్డులో శనివారం సచివాలయ సిబ్బంది జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏవిధంగా నిర్వహిస్తున్నారో విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్, అదనపు కమిషనర్ (జనరల్) ఎం.శ్యామల, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి.సత్యవతి పరిశీలించారు. ప్రతి ఇంటికి వెళ్లి వారితో మాట్లాడిన తర్వాత వారి ఫోటో ఖచ్చితంగా అప్లోడ్ చేయాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎస్‌టి కమిషన్ సభ్యులు

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. పోరాట నగర్, కనిమెర్ల తండాలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, అర్హులైన గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

అవనిగడ్డలో భారీ వర్షం

ప్రజాశక్తి - అవనిగడ్డ : శనివారం తెల్లవారుజామున అవనిగడ్డలో భారీ వర్షం కురిసింది. దీంతో ఇప్పటి వరకూ వేసవి తీవ్రత, వడగాలులు, ఉక్కబోతకు అల్లాడిన దివిసీమ ప్రజలు ఒక్కసారిగా సేదదీరినట్లయింది. తెల్లవారుజామున మూడు నుండి 5 గంటల వరకు 7.30 సెంటీమీటర్ల వర్షపాతం కురిసినట్లు అధికారులు తెలిపారు. వర్షంతో ప్రధాన రహదారులు జలమయం అయ్యాయి. ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలోనూ నీరు చేరింది. బిసి కాలనీలోని సుగాలీల ప్రాంతం, లంకమ్మమాన్యం ఏడో వార్డు, ఉరకచెరువు సింహాద్రి కాలనీ తదితర ప్రాంతాలు, పల్లపు ప్రదేశాల్లోనూ వర్షం నీరు నిలిచింది. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షపు నీరు బయటకు పోయేందుకు ఎక్కువ సమయం తీసుకుంటున్నట్లు ఆ ప్రాంతవాసులు తెలిపారు. ఈ వర్షం వ్యవసాయ పనులు ప్రారంభించేందుకు ఉపయోగపడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



పేరు మార్పు

నా పేరు తలారి తులసి, భర్త తలారి విక్రమ్, నివాసం డోర్.నెం.8-24/7, 4వ, కోళ్లఫారం రోడ్, ప్రసాదంపాడు, విజయవాడ. తెలియజేయునది. నా కుమారుడు పూర్వపేరు **వంగలపూడి నాగమణికంఠ**, తండ్రి వంగలపూడి సింహాచలం. నాకు రెండవ వివాహం అయిన పిదప నా కుమారుడి పేరును **తలారి నాగమణికంఠ**, తండ్రి తలారి విక్రమ్ గా మార్పుచేయడమైనది. కావున నేటి నుండి నా కుమారుడిని **తలారి నాగమణికంఠ** గా పిలవబడును.

రాజకీయ నిరాదరణలో బ్రాహ్మణులు : వైసిపి నేత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

టిడిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా బ్రాహ్మణులు రాజకీయంగా నిరాదరణకు గురయ్యారని వైసిపి రాష్ట్ర బ్రాహ్మణ అధ్యయన కమిటీ సభ్యులు కోనూరు సతీష్ శర్మ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టిడిపి హయాంలో ధార్మిక పరిషత్తును ఎందుకు పునరుద్ధరించలేదని ప్రశ్నించారు. 2014 టిడిపి ఎన్నికల మ్యానిఫెస్టోలో అర్చకులకు ఉద్యోగ విరమణ లేదని చెప్పినా టిటిడిలో విరమణ చేయించారని విమర్శించారు. మూడు దశాబ్దాల క్రితం కోల్పోయిన వంశపారం పర్య అర్చకత్వంనకు వై.ఎస్.జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే జీఓ నెంబరు 439ని విడుదల చేసి నిబంధనలను రూపొందించారని తెలిపారు. చట్టసభల్లో బ్రాహ్మణులకు టిడిపి ఎందుకు ప్రాతినిధ్యం కల్పించలేదో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ కృష్ణాజిల్లా, బందరు సబ్-రిజిస్టర్ వారి యిలాకా మచిలీపట్టణం, రాజుపేట కాపురస్తులు మత్తి లేట్ గోవిందరావు గారి కుమారుడు వెంకటేశ్వరరావు నాకు ఇచ్చిన సంజాయిషి ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా;

కృష్ణాజిల్లా, మచిలీపట్టణం కాపురస్తులు చింకా చైతన్య మరియు మా క్లయింట్ కుమారుడు కళ్యాణ్ చక్రవర్తి కలసి దుర వ్యసనాలకు బానిస అయ్యి నా క్లయింట్ దగ్గర ఋణమును పొంది వారు హామీగా వ్రాయించి ఇచ్చిన ప్రామిసరీ నోటులు, అలాగే సెక్యూరిటీ కోసం ఇచ్చిన ఖాళీ చెక్కులను అనగా గద్దం సుధీర్ కు చెందిన యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా చెక్కులు మరియు కటారి మహేష్‌కు చెందిన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా చెక్కులు తీసుకొని పారిపోయినారు. సదరు విషయమై నా క్లయింట్ మచిలీపట్టణం ఇనగుదురుపేట పోలీస్ స్టేషన్‌లో ది.05.05.2023న కేసు కూడా పెట్టినారు. సదరు పోలీస్ వారు స్పందించలేదు కావున మరలా ది. 15-05-2023న కృష్ణాజిల్లా పోలీస్ సూపరింటెండెంట్ గారికి కూడా ఫిర్యాదు చేసినారు. అలాగే మా క్లయింట్ కుమారుడు కళ్యాణ్ చక్రవర్తి మరియు అతని స్నేహితుడు చింకా చైతన్యలు మా క్లయింట్ కోడలు కళ్యాణ్ చక్రవర్తి భార్య అయిన లక్ష్మి ప్రసన్న కు చెందిన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా చెక్కులు అలాగే మా క్లయింట్ చెక్కులు కూడా దొంగిలించినారు. సదరు విషమై మా క్లయింట్ జిల్లా పోలీస్ వారికి స్పందన అర్జీ నెంబర్ kri/sp kri/150523/00661 గ కూడా పెట్టినారు.

కావున యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు చెక్కులపై ఎవ్వరు ఏవిధమైన క్లైములు వేసిన చెల్లనేరవు. అలాగే సదరు చెక్కులు, ప్రామిసరీ నోటులపై ఎవ్వరు ఏవిధమైన ఋణములు ఇవ్వవద్దు అని, ఇచ్చిన ఋణములు సదరు నా క్లయింట్ ను వ్యక్తులను బైండ్ చేయజాలవు అని ఇందుమూలంగా తెలియజేయడమైనది. అలాగు ఎవ్వరును నా క్లయింట్ కుమారుడు అయిన కళ్యాణ్ చక్రవర్తి కి ఏవిధమైన ఋణములు గాని ఇవ్వవద్దు అని మనవి. ఇచ్చిన యెడల సదరు ఋణములు మా క్లయింట్ ను అతని కుటుంబ సభ్యులను బద్దులను చేయవు నా క్లయింట్ కుమారుని పేరున ఏవిధమైన ఆస్తి లేదు అని కూడా ఇందుమూలంగా ధ్రువీకరించడమైనది. కావున ఎవ్వరు అయినను సదరు ప్రామిసరీ నోటులు, చెక్కుల కేసులు నా క్లయింట్ ను వారు అనుచర్యలను బద్దులు చేయవు అని ఇందుమూలంగా తెలియజేయడము అయినది.

మచిలీపట్టణం,
-06-2023.

శ్రీ కన్నంరెడ్డి శ్రీమన్నారాయణ మూర్తి,
శ్రీమతి లక్ష్మిశెట్టి కృపామణి,
న్యాయవాదులు,
16/448, మాచవరం మెట్టు,
మచిలీపట్టణం-2
సెల్.నెం.9346312022, 63058165589

IN THE COURT OF THE 1st ADDL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA

O.S. No. 572/2020

Between:
Sri Sai Vardhani Pramotors, Rep. by its Managing Partner Kommuri Rama Koteswara Rao Naidu
.... Plaintiff

AND

Chivukula Venkata Nagendra Sita Rama Sarma and Eight others ... Defendants

1. Chivukula Venkata Nagendra Sita Rama Sarma, S/o Venkata Gopalam, R/o 23-26-15, 3rd Floor, C.S.R. Residence, Satyanarayana puram, Vijayawada
2. Dudala Adinarayana, S/o. Satyanarayana, Hindu, Aged about 36 years, R/o. Flat No. 212, Phartune Hights, New Rajarajeswaripet, Ajitsingh Nagar, Vijayawada
3. Nimmala Balakoteswaramma, W/o. Srinivasa Rao, Hindu, Aged 42 years, R/o. D.No. 41-1/14-114, Ranadheer Nagar, Krishnalanka, Vijayawada
4. Tippireddy Nagi Reddy, S/o. Gopi Reddy Hindu, aged about 48 years, R/o.d.No. 41-1/16/4/1, Bapanaiah Nagar, Krishnalanka, Vijayawada.
5. Surasani Venkateswarlu, S/o Malakondaiah, Hindu, Aged about 51 years, R/o. D.No. 41-29/6-76, Sidddem Krishna Reddy Road, Ranigari Thota, Krishnalanka, Vijayawada.
6. Chitta Ramalakshmi, W/o. Visweswara Rao, Hindu, aged about 48 years, R/o.D.No.23-26-15, 3rd Floor, C.S.R.residency, Sumanamvari Street, Satyana rayana puram, Vijayawada.
7. Dandibotla Ravi Kiran, S/o.Late Trivikrama Sharma, Hindu, Aged about 39 R/o.D.No. 23-12-2, Abburivari Street, Satyanarayanapuram, Vijayawada, Krishna District.
8. Addepalli Ranga Rao, S/o. Late Venkata Sundaram, Hindu, Aged about 67 years, R/o.D.No. 1-4-208/15, Yandravari Street, Bhavanipuram, Vijayawada, Krishna District.
9. Peddu Gnanender, S/o. Srihari Nagabhushanam, Hindu, aged about 47 years, R/o. D.No. 38-8-46/3, Near Karur Vysya bank, Punnammathota, M.G.Road, Vijayawada.

Address for service of all summons and notices to the Defendants is as mentioned above.

పై నెంబరు దావాలోని 1 నుండి 9 మంది ప్రతివాదులకు వారి యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపినను అందుకోనందున కాలయాపన చేయుచున్నందున వారి యొక్క హాజరు నిమిత్తము ది.03-07-2023నకు వాయిదా వేసి యున్నారు. కావున పై తెల్పిన వారలు అందరు పై తేదీన ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకోవలెను. లేనియెడల దావా మీ పరోక్షమున తీర్మానింపబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
కునుకు రాజశేఖర్, వాది తరపున న్యాయవాది
గాంధీనగర్, విజయవాడ-3

ప్రజలను చైతన్య పరుస్తాం...

(మొదటి పేజీ తరువాయి)

రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ తదితర వామపక్ష పార్టీల, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం మచిలీపట్నంలోని సిపిఎం కార్యాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వాలు ప్రజలపై పదేళ్ల క్రితం వాడుకున్న విద్యుత్‌కు కూడా ఇప్పుడు యూనిట్‌కు 80 పైసల చొప్పున అదనంగా ఛార్జీలు ముక్కుపిండి వసూలు చేస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు పాటిస్తూ ప్రజలపై దాదాపు రూ.25 వేల కోట్ల వరకు గత నాలుగేళ్లలో భారాలు వేశారని అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదనపు ఛార్జీలను వెనక్కి తీసుకోకపోతే ప్రజాసంఘాలను కలుపుకుని మరో విద్యుత్ ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా నాయకులు మోదుమూడి రామారావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల పేరుతో 120 నెలలపాటు రూ.150 చొప్పున ప్రతి వినియోగదారుడిపైనా రాష్ట్ర ప్రభుత్వం రూ.17 వేలకుపైగా భారం వేస్తోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విద్యుత్ అదనపు భారాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, సిపిఐ నాయకులు వై.ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈరౌండ్ టేబుల్ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.రవి, శ్రామిక మహిళా కన్వీనర్ ధనశ్రీ, పట్టణ పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ కొడాలి శర్మ, ఎల్ఐసి రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎస్.ధనుంజయ రావు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.రాజేష్, పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఆర్‌సిపి రెడ్డి, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసరావు, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఏ.ఏడుకొండలు, సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్.జయరావు, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జెఎసి నాయకులు సిహెచ్.ఎన్.దేవేంద్రరావు, టి.చంద్రపాల్, వత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి కె.నాగభూషణం, పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి, పౌర సంక్షేమ సంఘం నాయకులు ఎండి.యూనస్, మహిళా సంఘం నాయకులు బడుగు రత్నకుమారి, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చైతన్య బడుగు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 17/2022

Between:

కొవ్వూరి వెంకట దుర్గారెడ్డి, S/o. నాగిరెడ్డి, R/o. డోర్ నెం. 4-167/1, కొప్పవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్ కోడ్: 533342. **-వాది**

మరియు

చిరుపోలు నాగేంద్రరావు, S/o. సుబ్బారావు, డోర్ ఎం. 10-18-4, గురువింద గుంట, పెదపారుపూడి మండలం, కృష్ణా జిల్లా, పిన్‌కోడ్:521263. **-ప్రతివాది**

పై నెంబరు దావా గ్రంథమునకుగాను ప్రతివాది హాజరు నిమిత్తము మీకు ఎన్నిసార్లు కోర్టు సమన్లు/ నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యం పూర్వకముగా సదరు కోర్టు సమన్లు/ నోటీసులను త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 27-07-2023 ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, లేదా మీ తరపు అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేనియెడల సదరు దావను మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది)

టి.వి.వి.రమణమూర్తి, అడ్వకేట్
దుప్పలపూడి, సెల్:9652736367

విద్యుత్ మోటార్ల దొంగల ముఠా అరెస్ట్

ప్రజాశక్తి-చల్లపల్లి

అంతర్రాష్ట్ర వ్యవసాయ విద్యుత్ మోటారు దొంగలను అరెస్టు చేసినట్లు అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్ తెలిపారు. శనివారం చల్లపల్లి సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ పి.జాషువా ఆదేశాల మేరకు అవనిగడ్డ డి.ఎస్.పి మురళీధర్, మచిలీపట్నం డిఎస్పి సిసిఎస్ కృష్ణ పర్యవేక్షణలో చల్లపల్లి సిఐ బిబివి రవికుమార్, చల్లపల్లి ఎస్ఐ సిహెచ్ చినబాబు, బందరు సిసిఐ ఎస్ఐ వెంకటేశ్వరరావు చల్లపల్లి మండలం నడకుదురుపరిధిలో కరకట్ట డొంక రోడ్లో పాడుపడిన ఇంటి వద్ద అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరిపై చల్లపల్లి పిఎస్‌లో 17, మోపిదేవి పిఎస్‌లో 3, ఘంటసాల పిఎస్‌లో రెండు, నాగాయలంక 1, గుడ్లవల్లేరులో 3, తాడేపల్లిలో 8, పెదపారుపూడిలో 5, పెనమలూరులో ఒకటి, ఉంగుటూరులో 2, వీరవల్లిలో 3, తిరువూరులో 1, పడమట పోలీస్ స్టేషన్లో ఒక కేసు నమోదైనట్లు వివరించారు. ముద్దాయిలు విజయవాడకు చెంది పండలనేని వెంకట శివ గణేష్, జావాది దేవరాజు, టేకుపూడి ప్రదీప్, గుంటూరు జిల్లా ఊటుకూరుకు చెందిన బొంతు అబ్రహం కలిసి ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో 45 గ్రామాల్లో రూ.21.60 లక్షలు విలువైన 72 వ్యవసాయ విద్యుత్ మోటార్లు చోరీకి పాల్పడినట్లు తెలిపారు. రైతుల ఫిర్యాదుల మేరకు కృష్ణాజిల్లా ఎస్పి ఆధ్వర్యంలో సీసీఎస్ పోలీసులతో కలిసి రైతులు అందించిన క్లూస్ ప్రకారం దర్యాప్తు చేసి దొంగలను పట్టుకుని 72 మోటార్లు, మూడు కార్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ మురళీధర్ తెలిపారు.

వీఎన్‌పురం వెంచర్లో గుర్తు తెలియని కారు లభ్యం

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం వెంకటనరసింహపురం సమీపంలోని ఓ వెంచర్లో గత మూడు రోజుల నుండి గుర్తు తెలియని కారు ఉందని స్థానికులు శనివారం గన్నవరం సిఐ కనకారావుకు సమాచారం ఇచ్చారు. వెంటనే సీఐ స్పందించి తన సిబ్బందిని కారు వద్దకు పంపించారు. పోలీసులు కారు సమీప ప్రాంతాల్లో గాలించారు. కారు ఎవరిది, ఈ ప్రదేశం లో ఎందుకు పెట్టారు? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.

టిడ్కో గృహాల్లో మౌలిక వసతులు నిల్ : దింట్యాల

ప్రజాశక్తి-గుడివాడ

మాజీ మంత్రి, గుడివాడ శాసన సభ్యుడు కొడాలి నాని మైడ్ గేమ్‌కు ప్రజలు బలి పశువులు అయ్యారని టిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు విమర్శించారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, శొంఠి రామకృష్ణ, పొట్లూరి కృష్ణారావులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మౌళిక వసతులులేని టిడ్కో గృహాలు ప్రారంభించినప్పటికి ఎందుకు లబ్దిదారులకు ఇంటి తాళాలు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. 80 శాతం టిడిపి హయాంలో పూర్తి చేసిన టిడ్కో గృహాలకు రంగులు మార్చారని విమర్శించారు. త్రాగునీరు లేకుండా పంపిణీ చేసి కొడాలి నాని ట్యాంకర్ల ద్వారా నీటిని అందించి అపర భగీరథుడు అనే పేరుకోసం జిమ్మిక్కులు చేస్తున్నారన్నారు. రాజశేఖరరెడ్డి విగ్రహం పెట్టడం కోసం టిడ్కో గృహాల లబ్దిదారులను మోసం చేశారన్నారు. ఈ సమావేశంలో నాయకులు షయ్యద్ జబీన్, కంచర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గడువులోగా రీసర్వే-2 పనులు పూర్తి : కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పథకం ద్వారా చేపట్టిన ఫేజ్-2 రీసర్వే పనులతో పాటు ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజాబాబు అధికారులను ఆదేశించారు. శనివారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ పాల్గొన్నారు. జగనన్న భూహక్కు-భూరక్ష పథకం, ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలు, జగనన్నకు చెబుదాం తదితర అంశాల పురోగతిపై ఆయన సమీక్షించారు. ఆయా అంశాలలో జిల్లా ఇప్పటి వరకు సాధించిన పురోగతిని ఆయనకు కలెక్టర్ వివరించారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకుంటామని కలెక్టర్ తెలిపారు. రెండో దశలో జగనన్న శాశ్వత భూహక్కు- భూరక్ష పథకం ద్వారా చేపట్టిన మొత్తం 62 గ్రామాలకు 15 గ్రామాల్లో రీసర్వే పూర్తయ్యిందన్నారు. ఒక గ్రామానికి స్టోన్ ప్లాంటేషన్ పూర్తయ్యిందన్నారు. మిగిలిన గ్రామాల్లో రీసర్వే, స్టోన్ ప్లాంటేషన్ మొదలైన ప్రక్రియలన్నీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు సిద్ధం చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ప్రారంభించిన "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అత్యంత నాణ్యమైన, సంతృప్త స్థాయిలో పరిష్కారాన్ని అందించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గత నెల మే 9వ తేదీ నుంచి ఈ నెల 24వ తేదీ వరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తంగా 2,488 అర్జీలు రాగా, వాటిలో 1,805 అర్జీలను పరిష్కరించామన్నారు. మిగిలినవి కూడా త్వరలో పరిష్కరించనున్నట్లు తెలిపారు. అత్యధికంగా విద్యుత్ శాఖకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయన్నారు. జిల్లా సర్వే ఏడీ ఏ. గోపాలకృష్ణ, జిల్లా పంచాయతీరాజ్ ఎ విజయకుమారి, కేఆర్ ఆర్ సీ డిప్యూటీ కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు కలెక్టర్ తో పాటు వీడియోకాన్ఫరెన్స్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

మైనార్టీలకు అండగా ఉంటాం : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జూలై మూడోతేదీన మచిలీపట్నంలో జరిగే కృష్ణాజిల్లా మైనార్టీ సదస్సును విజయవంతం చేయాలని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర కోరారు. టిడిపి కృష్ణాజిల్లా కార్యాలయంలో సయ్యద్ ఖాజా అధ్యక్షతన నిర్వహించిన మైనార్టీ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్, మాజీ మండలి చైర్మన్ అహ్మద్ షరీఫ్‌తో కలిసి కొల్లు రవీంద్ర మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం మైనార్టీలను అన్ని విధాలుగా అణిచివేతకు గురిచేసిందన్నారు. మైనార్టీలను, వారి ఆస్తులను అడ్డగోలుగా దోచుకుంటున్నారు. ప్రభుత్వ చర్యలను భరించలేక కొందరు ఆత్మహత్యలు సైతం చేసుకున్నారన్నారు. తెలుగుదేశం హయాంలో మైనార్టీలపై ఎలాంటి దాడులు జరగలేదన్నారు. శాంతి భద్రతలను తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కాపాడామన్నారు. మైనార్టీలకు అండగా టిడిపి ఉంటుందని మాజీ మండలి చైర్మన్ అహ్మద్ షరీఫ్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 50 శాతం సబ్సిడీతో 45 లక్షల మందికి మైనారిటీలకు రూ.లక్షల ఆర్థిక సహాయం కార్పొరేషన్ ద్వారా అందించిందన్నారు. మైనారిటీ విద్యార్థుల కోసం 11 వందల మైనార్టీ టీచర్ ఉద్యోగాల భర్తీ జరిగిందన్నారు. పేద ముస్లిం విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించిందని గుర్తు చేశారు. రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్ మాట్లాడారు. ఈ కార్యాక్రమంలో జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖాజా, తెలుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఫిరోజ్, అజీమ్, ఫయుం, మీర్జా అబ్బాస్, ఎం డి రెహమద్ అలీ, బాజాని, ఆరిఫ్, సలీం, పార్లమెంట్ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

నేడు కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సదస్సు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సదస్సు ఆదివారం మచిలీపట్నంలోని స్థానిక సిఐటియు కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుందని జెఎసి చైర్మన్ దేవేంద్రరావు ఓ ప్రకటనలో తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తానని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి హామీఇచ్చారని పేర్కొన్నారు. 2014 నాటికి ఐదు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసిన వారందరినీ రెగ్యులర్ చేస్తానని ప్రకటించారని తెలిపారు. ఎన్నికల ముందు అందరినీ రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు మాట మార్చడం కొన్ని వేలమంది ఉద్యోగులను నిరాశకు గురిచేసిందన్నారు. 2022 డిసెంబర్ 31 నాటికి పనిచేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలనీ, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్‌చేశారు. అప్పటిలోగా మినిమం టైమ్ స్కేల్ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్‌చేశారు. పైసమస్యలపై సదస్సులో చర్చిస్తామన్నారు. జిల్లాలో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్; పార్ట్ టైం ఉద్యోగులందరూ ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాల్సిందిగా జిల్లా కో చైర్మన్ ఎం. వెంకటేశ్వరరావు, నగర కార్యదర్శి టి.చంద్రపాల్ విజ్ఞప్తి చేశారు.



మాట్లాడుతున్న దేవేంద్ర, పక్కన వెంకటేశ్వరరావు, చంద్రపాల్

వాహన పటుత్వ కేంద్రంలో ప్రద్యుమ్న పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం

ఏపి రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పిఎస్ ప్రద్యుమ్న శనివారం గన్నవరంలోని డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లో డ్రైవింగ్ పరీక్షకు హాజరయ్యారు. డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ నిమిత్తం ఈ పరీక్షకు వచ్చారు. డ్రైవింగ్ టెస్ట్ పూర్తయిన తర్వాత ఆయన డ్రైవింగ్ ట్రాక్, ఫిట్నెస్ టెస్టింగ్ స్టేషన్లను తనిఖీ చేశారు. అక్కడ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షకు హాజరవుతున్నందున ఉప రవాణా కమిషనర్ ఎన్టీఆర్ జిల్లా ఎం.పురేంద్ర, ఆర్టీవో విజయ సారధి , మోటార్ వాహన తనిఖీ అధికారులు పాల్గొన్నారు.



ట్రాక్‌ను పరిశీలిస్తున్న ప్రద్యుమ్న

పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత

గుడ్లవల్లేరు ఎంపిడిఒ దారపు శ్రీనివాస్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న సురక్ష పథకం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని గుడ్లవల్లేరు ఎంపీడీవో దారపు శ్రీనివాస్ వివరించారు. జగనన్న సురక్ష పథకంపై స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరంతరం పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం పనిచేస్తోందన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా గ్రామ ప్రజలకు అవసరమైన కుల, ఆదాయ, ఫ్యామిలీ మెంబర్, జనన, మరణ ధ్రువీకరణ, మ్యారేజ్ సర్టిఫికెట్, పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కి మొబైల్ నంబర్ లింక్, సి సి ఆర్ సి కార్డ్స్, రైస్ కార్డ్ స్ప్లిటింగ్, హౌస్ హోల్డ్ మిస్సింగ్ స్పెల్లింగ్ 11 రకాల ధ్రువపత్రాలు అందజేస్తారన్నారు. క్యాంప్ నిర్వహించిన తేదీల్లో ఆయా సచివాలయాల్లో ఉచితంగా ఇస్తారన్నారు. వాలంటీర్లు ఇంటింటికి తిరిగి చేస్తున్న సర్వేలో పాల్గొని పనితీరును పరిశీలించారు. సంక్షేమ, అభివృద్ధి ఫలాలు పూర్తిస్థాయిలో అందరికీ అందాలనే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం జగనన్న సురక్ష పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు తహశీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తానా, ఇఒపిఆర్‌డి దిలీప్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ కనకదుర్గ, పంచాయతీ కార్యదర్శి ఎ.జె.ఎల్.నరసింహారావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



జగనన్న సురక్ష కరపత్రాలను పంపిణీచేస్తున్న ఎంపిడిఒ దారపు శ్రీనివాస్

ఆక్రమణలపై నివేదిక సమర్పించండి : కలెక్టర్

ప్రజాశక్తి-ఉయ్యూరు

పమిడిముక్కల మండలం గోపువానిపాలెం గ్రామంలోని సర్వే 30లో వల్లభుడి చెరువు, పట్టాభిరాముడు చెరువుల ఆక్రమణలపై రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి ఆదేశాలమేరకు కలెక్టర్ పి.రాజాబాబు ఉయ్యూరు ఆర్‌డిఒను నివేదిక కోరారు. 11.75 ఎకరాల గ్రామపంచాయతీ చెరువుల ఆక్రమణలు, విచారణ జరుగుతున్న నేపథ్యంలో చెరువుల ఆక్రమణలలో జరిగిన రిజిస్ట్రేషన్లు, ఆక్రమణదారులు 11.75 ఎకరాల భూమిని అమ్మకానికి పెట్టినందున, ఈ చెరువుల విషయమై వెంటనే నివేదిక సమర్పించాల్సిందిగా ఉయ్యూరు ఆర్‌డిఒ, పమిడిముక్కల తహశీల్దారును కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర లోకాయుక్తకు నివేదిక సమర్పించాల్సి ఉన్నందున వెంటనే విచారణ నివేదికను, తగిన సిఫార్సులను వెంటనే సమర్పించాల్సిందిగా ఆర్‌డిఒను కలెక్టర్ ఆదేశించారని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.



దుర్గమ్మను దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గమ్మను సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులు శనివారం ఆలంయానికి విచ్చేశారు. ఆలయ కార్యనిర్వా హణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందజేశారు. కార్యనిర్వాహణాధికారి వారితో పాటుగా ఆలయ ఉప కార్యనిర్వాహణాధికారి పి.గురుప్రసాద్, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు ఉన్నారు.



దుర్గమ్మకు సారె సమర్పణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గమ్మకు ఆసాడ సారెను ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు చింతా సింహాచలం కుటుంబ సభ్యులతో వచ్చి శనివారం అమ్మవారికి సారె సమర్పంచారు. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ అమ్మవారిని దర్శించుకుని పవిత్ర సారె సమర్పించిన ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు చింతా సింహాచలం అనంతరం మహామండపం ఆరవ అంతస్తు నందు అమ్మవారి ఉత్సవ మూర్తి వద్ద ఆలయ అర్చకులు పూజలు జరిపి, ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ పాల్గొన్నారు. అలాగే విజయవాడ నుండి అపరాజిత సేవా బందం 200 మంది, వివిధ ప్రాంతాలకు చెందిన బందాల వారు కలిపి మొత్తం 400 మంది పైగా భక్తులు శ్రీ కనకదుర్గ అమ్మవారికి సారె సమర్పించుటకు విచ్చేయగా వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం మహామండపం ఆరవ అంతస్తు నందు దేవస్థానం వారు ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహం వద్ద ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు.

ఎయిర్-డ్రైవెన్ హోమ్ లిఫ్టులు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద హెూమ్ లిఫ్ట్ బ్రాండ్ నిబావ్ హెూమ్ లిఫ్ట్స్ తన మొదటి ఫ్లాగ్‌షిప్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను జలవనరుల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే శివ కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిబావ్ హెూమ్ లిఫ్ట్‌ల సీఈవో, వ్యవస్థాపకుడు విమల్ బాబు మాట్లాడుతూ ఈ కేంద్రం గహ యజమానులకు నిబావ్ సిరీస్ 2, సిరీస్ 3, సిరీస్ 3 మ్యాక్స్ నుంచి సురక్షితమైన, చక్కగా రూపొందించబడిన గాలితో నడిచే హెూమ్ లిఫ్ట్ మోడల్‌లను అందించనున్నామని తెలిపారు. నిబావ్ నుంచి వచ్చిన తాజా సిరీస్ 3 మ్యాక్స్ హెూమ్ లిఫ్ట్ ప్రపంచంలోనే అతిపెద్ద పనోరమిక్ క్యాబిన్‌ను కలిగి ఉందన్నారు. ఇది పూర్తిగా స్వీయ-మద్దతుతో ఎటువంటి పిట్, నో మెషిన్ రూమ్ ఇన్‌స్టాలేషన్‌తో సౌందర్యంగా ఆకర్షణీయంగా ఉంటుందని చెప్పారు.

మహిళలకు మెనోపాజ్‌పై అవగాహన అవసరం

- ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ రబియా బస్రీ



ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : 'స్త్రీకి మెనోపాజ్ వచ్చిన దగ్గర నుంచి కొత్త జీవితం మొదలవుతుందని,. కొత్త జీవితాన్ని సంతోషంగా, సుఖప్రదంగా మార్చుకోవడానికి ప్రతీ స్త్రీకి మెనోపాజ్ గురించి అవగాహన అత్యంత అవసరం' అని ప్రముఖ గైనకాలజిస్ట్ డా॥రబియా బస్రీ పేర్కొన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హెూమ్‌లో డా॥సమరం అధ్యక్షతన శనివారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆమె "మెనోపాజ్" అంశంపై ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ స్త్రీకి 45సంవత్సరాల నుంచి 55సంవత్సరాల మధ్య శాశ్వతంగా బహిష్టులు ఆగిపోయి రకరకాల శారీరక, మానసిక సమస్యలు తలెత్తుతాయన్నారు. కొందరు మహిళల్లో ఈ సమస్యలు చాలా తక్కువగా ఉండవచ్చు, మరికొందరిలో ఎక్కువగా ఉండవచ్చన్నారు. ఏది ఏమైనప్పటికీ మెనోపాజ్ తర్వాత స్త్రీ తన ఆరోగ్యం గురించి అవగాహన కలిగి ఉండి సరైన రీతిలో తన జీవనశైలిని మార్చుకోవాలన్నారు. మెనోపాజ్ దశ వరకు ఆమెలో ఈస్ట్రోజన్ హార్మోను చక్కగా ఉంటూ ఆరోగ్యాన్ని అన్ని విధాలా కాపాడుతుందన్నారు. మెనోపాజ్ దశకు చేరుకున్న తర్వాత ఈస్ట్రోజన్ హార్మోను బాగా తగ్గిపోవడంతో వివిధ ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు.. జీవితంలో వ్యాయామం ఒక భాగం కావాలన్నారు. పాలు, పళ్ళు, నట్స్, చేపలు వంటి ఆహార పదార్థాలని ఎక్కువగా తీసుకోవాలన్నారు. డా॥మారు వందన సమర్పణ చేసారు. సదస్సులో పాల్గొన్న అనేకమంది పలు ప్రశ్నలడిగి సందేహ నివృత్తి చేసుకున్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి-గంపలగూడెం : రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత విద్యాలయాలకు పూర్వవైభవం వస్తుందని ఎన్టీఆర్ జిల్లా వత్తి విద్యాశాఖ అధికారి (డివిఈఓ) సిఎస్ఎస్ నారాయణరెడ్డి తెలిపారు. శనివారం జిల్లాలో మైలవరం, తిరువూరు, ఖమ్మం పాడు, గంపలగూడెం మండలాల్లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించి నాడు - నేడు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గంపలగూడెంలో నారాయణరెడ్డి మాట్లాడుతూ 50 సంవత్సరాల పూర్వం ఉన్నటువంటి విధానం ఉన్నత విద్యకు క్రేజ్ రానుందనీ అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో మహోతరమైన మార్పులు తెచ్చినట్లు తెలిపారు. విద్యాలయాలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉండాలని సీఎం ఆకాంక్ష అన్నారు. పాఠశాలలో కళాశాలలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. పాఠశాలల మార్పుతోనే విద్యార్థులు ఆకర్షితులు అవుతారని ఉద్ఘాటించారు. అందువలన పాఠశాలలు కళాశాలలో పెను మార్పులు తీసుకొస్తున్నట్లు వివరించారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా బెంచీలు, ఫ్యాన్లు, లైట్లు తదితర అన్ని సౌకర్యాలు సుందరంగా కల్పిస్తున్నట్లు తెలిపారు.

టివిఎస్ ఎక్సెల్ 100 హెవీ డ్యూటీ వాహనం విడుదల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ ద్విచక్ర వాహనాలు, త్రి వీలర్ల తయారీదారు అయిన టీవీఎస్ మోటార్ కంపెనీ ఎక్స్‌ఎల్ 100 హెవీ డ్యూటీ వాహనాన్ని అందుబాటులోకి తీసకు వచ్చినట్లు సంస్థ ఇన్‌ఛార్జి రాజశేఖర్ .కె. ఒక ప్రకటనలో తెలిపారు. అత్యంత ప్రాచుర్యం పొందిన టీవీఎస్ ఎక్స్‌ఎల్ 100కోసం అద్భుతమైన ధరల శ్రేణిని ప్రకటించినట్లు తెలియచేశారు. కిక్ స్టార్ట్ వేరియంట్ ఇపుడు రు. 44,999లు, ఎక్స్ షోరూమ్ దరలో లభిస్తుందన్నారు. ఈఆఫర్ తమ కస్టమర్ల మారుతున్న అవసరాలను గుర్తించి వారికి అనువైన విధంగా ధరల్లో అందిస్తున్నామని తెలిపారు. టీవీఎస్ ఎక్స్‌ఎల్ 100 హెవీ డ్యూటీ 99.7 సీసీ, సింగిల్ సిలిండర్ ఫోర్ స్ట్రోక్ ఇంజన్‌తో శక్తివంతమైనదిగా ఉందన్నారు.

27న మినీ జాబ్ మేళా : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మినీ జాబ్ మేళాలను నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేది మంగళవారం ఉదయం 10 గంటల నుంచి నగరంలోని గవర్నమెంట్ ఐ.టి.ఐ కాలేజీ ప్రాంగణంలోగల జిల్లా ఉపాధి కేంద్రంలో జరిగే ఈ జాబ్ మేళాలో పదవ తరగతి,ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ, డిప్లొమా, డిగ్రీ, బి-టెక్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు. మినీ జాబ్ మేళాలో 5 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులను కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేస్తారని కలెక్టర్ డిల్లీరావు ఆ ప్రకటనలో తెలిపారు. అసక్తి కలిగిన అభ్యర్థులు https://tinyurl.com/Minijune ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు కోసం 9700092606/ 9603368324 నందు సంప్రదించాలని సూచించారు.

పోలేరమ్మ తిరునాళ్లు ప్రారంభం

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక 43వ డివిజన్‌లోని ఊర్మిళా సుబ్బారావు నగర్ గ్రామదేవత శ్రీపోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ళు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం కుంభాభిషేకం, పంచామతాలతో అభిషేకం కుంకుమపూజ, అదే రోజు సాయంత్రం అమ్మవారికి లక్ష కుంకుమార్చన జరిగింది కాగా 25వ తేదీ ఆదివారం ఉదయం కష్ణా నది జలాలతో అమ్మవారికి కుంభాభిషేకం, పంచామతాలతో అభిషేకం, అలంకరణ, పొంగలి నివేదన ఉంటుందని, అదే రోజు సాయంత్రం 6 గంటలకు బొల్లావులతో, చిత్ర విచిత్రమైన వేషధారణలతో కూడిన భేతాళ సెట్టుతో అమ్మవారి ఊరేగింపుని వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు పోలేరమ్మ దేవస్థానం కమిటీ అధ్యక్షులు సూరసాని రామిరెడ్డి చెప్పారు. పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్లలో పోలేరమ్మ అమ్మవారి దేవస్థానం కమిటీ కార్యదర్శి గుత్తావళి విజయ్ బాబు, కోశాధికారి దొడ్డా వెంకటేశ్వరరెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మరో విద్యుత్ పోరాటానికి...

- విస్తృతంగా, ఉధృతంగా ప్రచారం

మరో విద్యుత్ పోరాటానికి తెరలేచింది. పెద్ద మొత్తంలో మోపిన విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలని, సర్దుబాటు చార్జీలను రద్దు చేసుకోవాలని, స్మార్ట్ మీటర్లను రద్దు చేసుకోవాలని కోరుతూ ఈ నెల 30న రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా విజయవాడ సిటీతోపాటు ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా సిపిఎం,ఇతర వామపక్షపార్టీలు ఆయా విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద ధర్నాలు నిర్వహించాలని ఇప్పటికే వామపక్ష పార్టీల నేతలు ఇచ్చిన పిలుపు విజయవంతం చేసే దానిలో భాగంగా గడిచిన రెండు వారాల నుంచి సిపిఎంతో పాటు ఇతర వామపక్షాలు వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. ప్రత్యేకించి సిపిఎం "విద్యుత్ పోరుబాట" పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టి విజయవాడనగరంతో పాటు ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి మండలాలు, మునిసి పాలిటీలు, విజయవాడ నగర స్థాయిలో పాదయాత్రలు నిర్వహిస్తూ వాడవాడలా, ఇంటింటికీ వివిధ రూపాల్లో ప్రచారాన్ని ఉధృతం చేసి, విద్యుత్ భారాలపై ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ క్రమంలోనే కరపత్రాలు, గ్రూపు మీటింగ్‌లు, పాదయాత్రలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, ఇతర అనేక రూపాల్లో ప్రచారాన్ని ముమ్మరం చేసింది. విజయవాడ పశ్చిమ, సెంట్రల్, తూర్పు సిటీ కమిటీలు పెద్ద ఎత్తున పాదయాత్రలు నిర్వహించాయి. ఈ కార్యక్రమం కొనసాగింపులో భాగంగా ప్రస్తుతం గ్రూపు మీటింగ్‌లు,కరపత్రాల పంపిణీ, గేట్ మీటింగ్‌లు, అయా అసోసియేషన్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నాయి. సెంట్రల్ నియోజకవర్గంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, అలాగే పశ్చిమ సిటీలో పార్టీ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, తూర్పు సిటీలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సెంట్రల్

వీక్షణం

సిటీలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె శ్రీదేవి, ఆపార్టీకి చెందిన పశ్చిమ, సెంట్రల్ సిటీ కమిటీల కార్యదర్శులు బోయి సత్యబాబు, భూపతి రమణారావు, తూర్పు సిటీలో జిల్లా కమిటీ సభ్యులు పి కృష్ణ, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ రూపాల్లో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. సెంట్రల్ నియోజకవర్గంలో 13 డివిజన్లలో ఇప్పటికే పాదయాత్రలు, ఇవి గాక మరో 114 గ్రూపు మీటింగ్‌లు, సంతకాల సేకరణ, 20 వేలకు పైగా కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేసింది. మిగిలిన డివిజన్లలో కూడా వివిధ రూపాల్లో ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ఈ నెల 29 వరకు ప్రచారాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించి, చివరిగా 30వ తేదీన విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద ధర్నాలు చేయనున్నాయి.

విద్యుత్ భారాలు ఎన్ని రకాలు...

వినియోగించుకున్న విద్యుత్‌కు మనం క్రమం తప్పకుండా చార్జీలను చెల్లిస్తూనే ఉన్నా కానీ...మనం చెల్లించే చార్జీలకు అదనంగా మరో ఆరు రకాల అదనపు చార్జీలను ప్రభుత్వం వినియోగదారుడిపై వడ్డిస్తుంది. వీటిలో ఫిక్స్‌డ్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, విద్యుత్ డ్యూటీ, ట్రూఆప్ చార్జీలు (11/36), ఇందన సర్దుబాటు (ఎఫ్‌పిపిసిఎ ఛార్జెస్) చార్జీలు (5/2021), ఇందన సర్దుబాటు (ఎఫ్‌పిపిసిఎ చార్జెస్) చార్జీలు (4/2023). ఇలా అరు రకాలుగా వినియోగదారుడిపై ప్రభుత్వం మోయలేని భారాలు మోపుతుందని స్వయంగా ప్రభుత్వ నివేదికలే విధితం చేస్తున్నాయి. ఆనాడు చంద్రబాబునాయుడు ప్రభుత్వ కాలంలో రూ. వెయ్యికోట్లు విద్యుత్ భారం పెంచినందుకే ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో ఉవ్వెత్తున విద్యుత్ ఉద్యమంనకు దారి తీసి బషీర్‌బాగ్ పోలీసుల కాల్పుల వరకు దారితీయడం, దాని పర్యవసానంగా చంద్రబాబునాయుడు తన అధికారాన్నే కోల్పోయిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం ఆదాని లాంటి కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలో శ్రీ షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీ లాభాల కోసం సిఎం వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి విద్యుత్ సంస్కరణను ప్రవేశపెట్టి విద్యుత్ సర్దుబాటు చార్జీలు, స్మార్ట్ మీటర్లు తదితర రూపాల్లో ఇబ్బడి ముబ్బడిగా సుమారు రూ. 20 వేల కోట్ల మేర విద్యుత్ భారాలను ప్రజలపై మోపు తున్నారు.ఈ విద్యుత్ భారాల బాదుడు వచ్చే ఏడాది కూడా ఉంటాయని విద్యుత్ బోర్డు నివేదికలు విధితం చేస్తున్నాయి. ఇటువంటి నేపధ్యంలో ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకునేందుకు మరో బషీర్‌బాగ్ లాంటి విద్యుత్ ఉద్యమానికి సిద్ధమవ్వడానికి సిపిఎం, ఇతర వామపక్షాలు వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహిస్తూనే ఉన్నాయి.

– రాజు